


2వ పేజీలో...

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

**ఖమ్మం, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త:** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 18, ఫిబ్రవరి 2026 16 పేజీలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** ఈ సంవత్సరం అధిక వర్షపాతం నమోదయింది. వర్షాలు కూడా ఆశించిన దానికంటే ఎక్కువగా కురిసాయి. ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, బావులు నిండాయి. అలుగులు కూడా పోశాయి. రెండు పంటలకు పుష్కలంగా నీరు అందింది. వేసవి కాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇప్పటికే భూగర్భ జలం పడిపోతుంది. ఈ క్రమంలో గ్రామాల్లో నీటి సంరక్షణ చర్యలను చేపట్టేందుకు భూగర్భ జలాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



# రోజు రోజుకు.. లోలోతుకు..!

## పడిపోతున్న భూగర్భ జలాలు

- నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు
- పొదుపు పాటించాలని అవగాహన
- ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు

2వ పేజీలో...

ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తున్నారు. నీటి పొదుపు పాటించాలని సూచిస్తున్నారు. గృహాల్లో తప్పనిసరిగా వర్షపు నీరు భూమిలోకి చేరేలా ఇంకుడు గుంతలతోపాటు గృహాల్లో వాడిన వ్యర్థపు నీరు చేరేలా సోక్ ఫిట్స్ నిర్మించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్కులు, బస్టాండ్లు, మైదానాలు తదితర ప్రాంతాలలో ఇంకుడు గుంతలు నిర్మించి వాటిని సక్రమంగా నిర్వహించుకోవాలని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మండల పరిషత్,

# 22మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల, ఫిబ్రవరి 17:(ప్రభాతవార్త)** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో నక్సల్స్ నిర్మూలన ప్రచారంలో భాగంగా మావోయిస్టు సంస్థకు చెందిన 22 మంది సభ్యులు మంగళవారం భద్రతా దళాల ముందు లొంగిపోయారు.

లొంగిపోయిన వారిలో ఒక మహిళా మావోయిస్టు కూడా ఉన్నారు.పోలీసు అధికారుల ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానం సుక్మా పోలీసులు నిర్వహిస్తున్న "పునా మార్గెం" (పునరావాసం ద్వారా పునరుజ్జీవనం) ప్రచారం ద్వారా ప్రభావితమయ్యారు అని

అంతర్గత ప్రాంతంలో కొత్త భద్రతా శిబిరాల ఏర్పాటు మెరుగైన రోడ్డు కనెక్టివిటీ ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం వలన మావోయిస్టులు లొంగిపోయారు అని అన్నారు . మంగళవారం సుక్మాలోని పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో, ఎస్. అసల్ కుమార్, డిఐజి, సిఆర్‌పిఎఫ్ రేంజ్, జగదల్‌పూర్; రోహిత్ షా



2వ పేజీలో...



## ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఈనెల 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు
- పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163బి అమలు
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2వ పేజీలో...

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 25వ తేదీ నుంచి

# రోజు రోజుకు.. లోలోతుకు..!

### మొదటి పేజీ తరువాయి..

ఆర్డబ్ల్యూఎస్, ఉపాధి పథకం శాఖల అధికారులు గ్రామాల్లో నీటి సంరక్షణ చర్యలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముందస్తు చర్యలు చేపట్టకపోతే ఏప్రిల్, మే మాసాల్లో తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే ప్రణాళిక బద్ధంగా తాగునీటి సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టారు. నీటిని సంరక్షించడంతోపాటు పొదుపు చేయడం ద్వారా భావితరాలకు అందించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. రోజురోజుకు పట్టణాలలో, గ్రామాలలో జనాభా పెరుగుతుంది. అంతేకాకుండా సాగు చేసే భూమి వినియోగం కూడా పెరుగుతుంది. దీంతో నీటి అవసరం మరింత పెరిగింది. అవసరాలకు తగ్గట్టుగా నీటి లభ్యత లేకపోవడంతో కొరత ఏర్పడుతుంది. రైతులు విపరీతంగా బోర్లు వేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో చెరువులు కుంటలు ఆక్రమణకు గురవుతున్నాయి. చెట్లను కూడా నరికి వేయడంతో భూతాపం పెరుగుతుంది. ఈ క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నీటి పొదుపు పై అవగాహన లేకపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గత మూడు మాసాల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నీటి లభ్యత పరిశీలిస్తే భూగర్భ జలాలు తగ్గిపోతున్న విషయం స్పష్టంగా కనబడుతుంది. మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో మరింత భూగర్భ నీటిమట్టం పడిపోయే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని అధికారులు వేసవిలో తాగునీటి సమస్యను ప్రజలు ఎదుర్కోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఈ సంవత్సరము ఎండలు కూడా మండే అవకాశం కనిపిస్తుంది. గత రెండు మూడు రోజులుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పగటిపూట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల సెల్సియస్ కు చేరుతుంది. ముందు ముందు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. మానవ జీవితంలో నీటి వినియోగము ప్రతిరోజు అవసరం. ఈ క్రమంలో నీటి కొరత ఏర్పడితే కలిగే ఇబ్బందులు అందరికీ తెలిసిందే. ఇబ్బందులను గుర్తించి అధికారులు తాగునీటి సమస్య అధిగమించే చర్యలు తీసుకుంటున్నారు. ఈ వేసవిలో ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో, పట్టణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి వ్యర్థపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల్లోకి చేరేలా భూగర్భ నీటిమట్టం పెరిగేలా పటిష్ట చర్యలను తీసుకుంటున్నారు.

# 22మంది మావోయిస్టుల లొంగుబాటు

### మొదటి పేజీ తరువాయి..

(ఐపిఎస్), అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (నక్సల్ ఆప్స్); అభిషేక్ వర్మ, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, సుక్మా; అలాగే సిఆర్‌పిఎఫ్ కోబ్రా కార్ప్స్ నుండి సీనియర్ అధికారుల ముందు 22మంది మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతి లోకి కలిసారు . మావోయిస్టు ల లొంగుబాటును విజయవంతం చేయడంలో డిఆర్‌జి సుక్మా, జిల్లా దళం, రేంజ్ ఫీల్డ్ టీం (ఆర్‌ఎఫ్‌టి) జగదల్‌పూర్, సిఆర్‌పిఎఫ్ యొక్క 02, 111, 223, 227 బెటాలియన్లు కోబ్రా 201 బెటాలియన్ యొక్క ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ప్రత్యేక పాత్ర పోషించాయి అని అధికారులు అన్నారు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం "ఛత్తీస్‌గఢ్ నక్సలైట్ సరెండర్/బాధిత సహాయ పునరావాస విధానం2025" కింద, లొంగి పోయిన 22 మంది మావోయిస్టులకు ఒక్కొక్కరికి 50,000 రూపాయల ప్రోత్సాహ కంతో తక్షణ సహాయం అందించబడుతుంది అని వారు సాధారణ మెరుగైన జీవితాన్ని తిరిగి ప్రారంభించేందుకు వారికి ఇతర ప్రభుత్వ పునరావాస సౌకర్యాలను కూడా అందించబ డుతుంది అని అధికారులు అన్నారు .

# ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### మొదటి పేజీ తరువాయి..

మార్చి 18వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ పరీక్షలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు సంబంధిత విభాగాధిపతులను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా అనుభవం కలిగిన ఇన్విజిలేటర్లను నియమించాలని ఆదేశించారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో పూర్తి అప్రమత్తత పాటించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల నిల్వ, పంపిణీ, రవాణా ప్రక్రియలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేసి భద్రత మధ్య రవాణా నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి అమలు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల ప్రాంతంలో జిరాక్స్ కేంద్రాలను



మూసివేయాలని ఆదేశించారు. పరీక్షలు ముగిసిన అనంతరం జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సంబంధిత మూల్యాంకన కేంద్రాలకు పంపించేందుకు పోస్టల్ శాఖ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జవాబు పత్రాల సీలింగ్, భద్రతా తనిఖీలు, రవాణా ప్రక్రియలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని, నిర్ణీత కాలవ్యవధిలో గమ్యస్థానాలకు చేరేలా సమన్వయం చేసుకో వాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష నిర్వహించు రోజుల్లో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచనలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు కల్పించి, ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు.

పరీక్ష రాయనున్న విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం ఒక గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఇంటర్మీడియెట్ పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, వైద్యశాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, పోస్టల్ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో ఖమ్మం పోలీసుల ప్రతిభ

## ఖమ్మం జిల్లా । రజతం, 2 కాంస్య పతకాలు

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

సైబరాబాద్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి




పోలీస్ క్రీడల్లో ఖమ్మం కమిషనరేట్ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. పురుషుల 100 కిలోల వుషు, జూడో, కుస్తీ విభాగంలో కానిస్టేబుల్ పిల్లి రాజు రజత పతకం ఒకటి 2 కాంస్య పతకలు సాధించి కమిషనరేట్ ప్రతిష్ఠను పెంచారు. పతక విజేత పిల్లి రాజు ను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునిల్ దత్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడా స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా సీపీ ఆకాంక్షించారు.




# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### మొదటి పేజీ తరువాయి..

అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షి స్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, తహశీల్దార్లు ఆనంతుల రమేష్, అరుణ, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎంప అధ్యక్షుడిగా విజయ్ దండ్యాల

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త



ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సమాజం సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్(జిఎంప) అధ్యక్షుడుగా ఖమ్మం నగరానికి చెందిన విజయ్ దండ్యాల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం గుట్టల బజార్ కి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు దండ్యాల సుబ్బారావు కుమారుడు విజయ్ హైద్రాబాద్ రివిగిగీ లో ఇంజనీరింగ్ పూర్తిచేశాక 2006లో అమెరికా వెళ్లి సాఫ్ట్ వేర్ రంగంలో స్థిరపడ్డారు. వర్జీనియాలో సాల్వెన్సీ పేరుతో ఏర్పాటు చేసిన ।గి కంపెనీ సీఈఓగా పనిచేస్తూ తెలంగాణకు చెందిన యువతకు ఉపాధి కల్పించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. జన్మభూమి ఖమ్మంపై ఉన్న అభిమానంతో ఖమ్మం ఐటి హబ్ లో బ్రాంచ్ ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. బిలీతి అధ్యక్షుడిగా విజయ్ ఎన్నిక పట్ల ఖమ్మం జిల్లా మున్నూరుకావు సంఘం నేతలు హర్షం వ్యక్తం చేసారు.

# ముకుందాపురంలో పశు వైద్య శిబిరం

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :

జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ముకుందాపురంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశు వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ సోయం లక్ష్మీ మ్దేవి ప్రారంభించారు. పశువైద్య శిబిరంలో మండల



పశువైద్యాధికారి ని డాక్టర్ తేజ రాణి మాట్లాడుతూ పాడి పశువులకు గర్భకోశ సమస్యలు, ఎదకు రాని పాడి గేదెలను పరీక్షి ంచి తగిన చికిత్స చేయడం జరుగుతుందన్నారు. లేగ దూడలకు నత్తల మందు, పౌష్టికాహారం ఇతర మందులు ఇవ్వడం జరుగుతుందని వివిధ కాలాల్లో మూగజీవలకు సోకే వివిధ రకాల వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ సోయం లక్ష్మీ మ్మ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు గ్రామాలలో పాడి పరిశ్రమపై ఆధారపడుతున్నారు.ప్రభుత్వం కల్పించే పశువైద్య శిబిరాలను రైతులు తప్పక వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్. చెన్నారావు, గోపాలమిత్రలు ఆర్. వెంకటేశ్వరరావు, జి ,రవి, వెంకటేశ్వర్లు, రైతులు గోపయ్య, నరసయ్య, రవి, భీమరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీ ఆదేశిస్తే పోటీ కి సిద్ధం

## తెలుగుదేశం సీనియర్ పార్టీ నాయకులు గడ్డిపాటి

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో పార్టీ ఆదేశిస్తే పోటీకి సిద్ధమని



దమ్మపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభిప్రాయం తీసుకోకుండా కొంతమంది నాయకులు పార్టీలు తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. దీనితో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారని, ఈ పరిణామాల నేపథ్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి కమిటీలు లేనందున కార్యకర్తలను సమన్వయం చేయడం కష్టంగా మారిందన్నారు. మా పార్టీ అభిప్రాయం లేకుండా వేరే పార్టీ వారు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకోవద్దని కోరారు.వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కార్యకర్తలు ఎదురుచూస్తున్నారన్నారు. త్వరలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అమరావతిలో కలవనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో చరమళ్ళ శ్రీనివాసరావు, వెంకట్, కొండపల్లి కృష్ణమూర్తి, పారుపల్లి వీరభద్రం, భోగి సత్యం,చిర్ర ధర్మారావు, చక్రబు ప్రసాద్, పానుగంటి రామారావు, సత్యనారాయణ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ



చేయనున్నట్లు దమ్మపేట తహసీల్దార్ రామ్ నరేష్ ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 40 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత లబ్ధిదారులందరూ

# దురాశ దుఃఖానికి చేటు

# బీమా సొమ్ము కోసం హత్యాయత్నం

# కేసు లో నిందితుల అరెస్టు

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త):

భీమా సొమ్ముల కోసం ఓ వ్యక్తిని హత్య చేసేందుకు కుట్ర పన్ని హత్యాయత్నం చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన సంఘటన బూర్గంపహాడ్ మండలంలో సంచలనగా మారింది. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ మేడాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర రాష్ట్రం ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన కట్టా యశ్వంత్ అనే అతనూ 14వ తేదీ న రాత్రి మండల పరిధిలోని మోతె వద్ద ఆక్సిడెంట్ అయ్యి భద్రాచలం ఆసుపత్రిలో ఉన్నాడని అతని బంధువులు మలిశెట్టి రమా శ్రీనివాసరావు లకు తెలిసి, తాము హాస్పిటల్ కి వెళ్లి చూడగా తలకు దెబ్బలు తగిలి ఉన్నాయని,ఈ యాక్సిడెంట్ వల్ల అయిన గాయాలు కావని, గన్నవరం కు చెందిన కట్ట సాయి దీపక్, భద్రాచలం కు చెందిన భాను



ప్రకాష్ అనే వ్యక్తులు ఇన్సూరెన్స్ డబ్బుల కోసం హత్యాయత్నం చేసినట్టు అనుమానం ఉందని బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . ఎస్సై మేడా ప్రసాద్ ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కట్టా సాయి దీపక్, భాను ప్రకాష్ లు కారులో వెళ్తుంటే సారపాక వద్ద వారిని పట్టుకుని అరెస్టు చేసామని ఎస్సై మేడాప్రసాద్ తెలిపారు.కట్టా సాయి దీపక్, భాను ప్రకాష్ లు ఇద్దరు స్నేహితులు. భాను ప్రకాష్ యాక్సిస్ బ్యాంకు లో సేల్స్ మాన్ గా పనిచేస్తాడు. గత సంవత్సరం నవంబర్ నెలలో కట్ట యశ్వంత్ అనే వ్యక్తి పేరు మీద వీళ్లిద్దరూ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని, దానికి నామినీగా ఇంటిపేరు ఒకటే కావడంతో కట్టా సాయి దీపక్ ఉన్నాడని,వాళ్ల పథకం ప్రకారం 14వ తేదీ రాత్రి కట్టా యశ్వంత్ ని మోతె దగ్గరకు తీసుకెళ్లి, అక్కడ అతనికి బాగా మద్యం సేవించి, తిరిగి అతను స్కూటీ మీద ఎక్కేటప్పుడు వెనుక నుంచి రాడ్డుతో దాడి చేసి హత్యా ప్రయత్నం చేశారని తెలిపారు.అతడు చనిపోతే దాన్ని రోడ్డు యాక్సిడెంట్ గా చిత్రీకరించి తద్వారా సుమారు రెండు కోట్ల రూపాయలకు పైగా వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకోవచ్చని ఈ నేరం చేశామని ఒప్పుకున్నారు అని తెలిపారు. ఇరువురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరచనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా

# తరలిస్తున్న ఇసుక టిప్పర్లను సీజ్

## జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు..

## అక్రమ రవాణాకు అడ్డుకట్ట

ఖమ్మం క్రైమ్, (ప్రభాతవార్త).

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను సీజ్‌చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక తోలకాలు చేస్తే సీజ్ చెయ్యడంతో పాటు సంబంధిత లారీ యాజమాన్యం, ఏజెంట్లపై, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బుధవారం తెల్లవారుజాముఆంధ్ర నుండి సత్తుపల్లి ప్రాంతానికి అక్రమంగా తరలిస్తుండగా సత్తుపల్లి మండలం గంగారం సెంటర్ చెక్ పోస్ట్ వద్ద ఇసుక టిప్పర్, ట్రాక్టర్ ను సత్తుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.ఆంధ్రప్రదేశ్ కంచికచర్ల మండలం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న తిశ39బ్రి5777తిశ39జూనీ1888 నంబర్ గల రెండు లారీలను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ శివారులో స్థానిక తల్లాడ ఎస్ఐ కు వచ్చిన సమాచారం మేరకు రెండు ఇసుక టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. అదేవిదంగా ఈరోజు తెల్లవారుజామున లారీ నెంబర్ ఏపీ 39 డబ్ల్యూపి 2998 గల ఇసుక టిప్పర్ ఆంధ్రప్రదేశ్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేంసూరు మండలంలో వెంకటాపురం గ్రామంలోకి



ప్రవేశించగా సత్తుపల్లి బ్రేక్ ఇన్స్పెక్టర్, స్థానిక పోలీసులు లారీని ఆపి వేంసూరు పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మల్కాపురం నుండి అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను బాణాపురం గ్రామం దగ్గర పట్టుకొని ముదిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.




# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :

హత్య కేసులో నిందితుడైన మల్లవరపు శ్రీనివాసరావుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో అత్యా నేరం నిరూపణ కావడంతో నిందితుడు కి జడ్జి వసంత్ పాటిల్ ముద్దాయికి జీవిత కాలపు జైలు శిక్ష రూ:1000/ జరిమానా విధించారు. దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో మల్కారం గ్రామంలో గుడిమెట్ల సుబ్బలక్ష్మి మ్మ, గుడిమెట్ల గురువారావు లను హత్య చేసిన కేసులో నిందితుడైన మల్లవరపు శ్రీనివాసరావుపై నేరం రుజువు కావడంతో జీవిత కాలం జైలు శిక్షకు గురకవలసి వచ్చిందన్నారు. తప్పు చేసి తప్పించుకోవాలని చూస్తే చట్టం చూస్తూ ఊరుకోదని తప్పు చేసిన నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని తప్పు చేసిన వ్యక్తులకి కఠిన శిక్షలు తప్పవన్నారు.ఈ యొక్క కేసు విచారణ చేపట్టిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ బాలకృష్ణను, సీఐ, కోర్టుకు సంబంధించి సక్రమంగా ట్రైల్ నడిపించిన కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, అశ్వారావుపేట సిఐ కోర్టు కానిస్టేబుల్ ను అభినందించారు.

# వస్త్రా ల విక్రయం కౌంటర్ వద్ద

# చేతివాటం ప్రదర్శించిన సిబ్బందిపై వేటు

భద్రాచలం,క్రైమ్,(ప్రభాతవార్త) :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నందు భక్తులు సమర్పించే వస్త్రాలను బార్ కోడింగ్ ద్వారా సేకరించే కౌంటర్‌లను మంగళవారం లీజుల విభాగం పర్యవేక్షకుల ఆధ్వర్యంలో సాధారణ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఆరు వస్త్రాలు తక్కువ ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.3వేలు ఉంటుందని, చేతి వాటం ప్రదర్శించిన సిబ్బంది నుంచి రికవరీ చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని దేవస్థాన అధికారులు తెలియజేశారు. అదేవిధంగా వస్త్రాల టెండర్‌ను రద్దుపరిచి నేరుగా దేవస్థానం నుంచే విక్రయం ప్రారంభించిన నాటి నుంచి అనగా డిశంబర్ 13,2025 నుంచి ఫిబ్రవరి 16,2026వ తేదీ వరకు దేవస్థానంకు రూ.21లక్షల ఆదాయం సమకూరిందని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కెసిఆర్

# సూర్యుడు లాంటివాడు

కామేపల్లి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు సూర్యుడు లాంటివాడని, మబ్బులు వస్తూ పోతున్న ప్పటికీ సూర్యుడు లాంటి కెసిఆర్ స్థిరంగా ఉంటారని ఖమ్మం ఎమ్మెల్సీ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూద న్ అన్నారు.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన నప్పటికీ పార్టీ శ్రేణులు మనోధైర్యం కలిగి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం కొత్త లింగాలలో మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళ వారం కెసిఆర్ జన్మదిన వేడుకలను కోలా హలంగా పండుగ వాతావరణంలో ఘ నంగా నిర్వహించారు.కోట మైసమ్మ దేవా లయంలో కెసిఆర్ మళ్లీ సీఎం గా రావాల ని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని తిరి గి కైవసం చేసుకోవాలని ఆకాంక్షి స్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతిని ధులు, అబి మానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు.నాటిన మొక్కలకు నీళ్లు పోసి రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ లాంఛనంగా ప్రారం భించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.ఇక వచ్చేది బీఆర్ఎ స్ ప్రభుత్వమే అని, కెసిఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు.పార్టీ శ్రేణులు అధైర్య పడద్దని తామంతా అండగా ఉంటామన్నారు. పార్టీ బలోపేతము, ఎన్నికల్లో విజయ సాధనే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ప్రభుత్వ వైఫల్యాల నుముక్తకంఠంతో తిప్పి కొట్టాలని కోరారు. ఘనంగా నిర్వ హించిన కెసిఆర్ జన్మదిన వేడుకల్లో మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, తీర్థాల చిదంబర రావు,మం డల ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, సర్పంచులు జె.లూసి,డి. నాగమణి, సాజి, మండల నాయకులు బట్టు శంకర్ నాయ క్, జర్పుల రాజేష్, రామోజీ, చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్, కన్న మాల రాంబాబు, గునిగంటి వెంకట్, బత్తుల వెంకటస్వామి, బత్తుల పుల్లయ్య, తూము బాబు, రాయల చిన్న వెంకటేశ్వర్లు, పుచ్చకాయల బాబు, ఉదయ్ కుమార్, జల్లి రాములు, మేదర శ్రీనివాస్, అజ్మీర కుమార్, ధరావత్ ప్రసాద్, లకా వత్ బీమా పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ ప్రభంజనం..!

**- జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు**





**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :** మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు జిల్లాలోని అత్యుత్తమ పర్సంటేల్స్ సాధించి ప్రభంజనం సృష్టించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన భువన్ శ్రీ సత్య శివ రామ్ 95.6 పర్సెంటేల్‌తో ప్రభంజనం సృష్టించగా మరో విద్యార్థిని దివాకర్ నందిని 92.22 పర్సెంటేల్‌తో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. వీరితోపాటు కె.సతీష్ కుమార్ గౌడ్, జి.రామ్ చరణ్, వి.అక్షయ సాహితిలు సైతం మెయిన్ ఫలితాలలో ఉత్తమ పర్సెంటేల్స్‌తో అడ్వాన్స్‌కు అర్హత సాధించడమే కాకుండా భద్రాచలం డివిజన్ చరిత్రలోనే కనివిని ఎరగని ఫలితాలతో చరిత్ర సృష్టించారు. గడిచిన పదేళ్లుగా పరీక్షలు ఏదైనా ఫలితాలు మాత్రం లిటిల్ ఫ్లవర్స్‌కే సొంతం అన్న రీతిలో ఇంటర్, ఎంసెట్, నీట్, మెయిన్స్ తదితర పోటీ పరీక్షలలో అగ్రస్థానంలో నిలుస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు 2026వ సంవత్సరం ఫలితాలలో జైత్రయాత్రను జేఈఈ మెయిన్స్‌తోనే ప్రారంభించారని చెప్పాలని, ఈ సందర్భంగా లిటిల్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు,రమేష్ బాబు,గణిత అధ్యాపకులు ఎండి బషీర్‌లు మాట్లాడుతూ .. మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాలలోనే నిత్య విద్యార్థులు ఉత్తమ పర్సంటేల్స్ తో ప్రభంజనం సృష్టించటం అభినందనీయమని అన్నారు. గత సంవత్సరం ఎంసెట్, నీట్ ఫలితాలలో సైతం విద్యార్థులే అగ్రస్థానం నిలవడంతో పాటు దేశంలోనే ఉత్తమ కళాశాలలో సీట్లను కైవసం చేసుకున్నారని గుర్తు చేశారు. విద్యార్థులలో పరీక్ష భయం పోగొట్టేందుకు అనేక దఫాలుగా నమూనా పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో విద్యను అందించడంతోనే ఈ ఫలితాలు సాధ్యమని అన్నారు. త్వరలో ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలతో పాటు ఎంసెట్ నీట్ పరీక్షలకు సైతం విద్యార్థులను మానసికంగా సిద్ధం చేశామని, ఇంటర్ ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులే అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లిటిల్ ఫ్లవర్స్ సాధిస్తున్న విజయాలకు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పూర్తి సహాయ సహకారాలు అందించే తల్లితండ్రులేనని స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో తమపై బాధ్యత మరింతగా పెరిగిందని భవిష్యత్తులో ఇంతకంటే మెరుగైన ఫలితాల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని హామీ ఇచ్చారు.

## చర్ల మండలంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**చర్ల,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు చర్ల మండలం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు మహిళలు,సర్పంచులు వార్డు నెంబర్లు కెసిఆర్ అభిమానులు కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్డీ అజీజ్, తడికల బుల్లెబ్బాయి, గొర్ల రాజబాబు, నాగరాజు, నెర్ర బోయిన చంద్రశేఖరు, మెంతుల నరసింహారావు, అలవాల కృష్ణ, బిరబోయిన జయమ్మ, బట్ట కొమరయ్య, మామిడి రాజు, దుబ్బ సమ్మయ్య, బి. కేశవ్, రత్నాల శ్రీరామ్ మూర్తి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంబత్తిని రాంబాబు, ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు, బీసీ సెల్ అధ్యక్షుడు గోరెంట్ల వెంకన్న, యూత్ అధ్యక్షుడు అంబోజి సతీష్, బొజ్జ సాయి ప్రణయ్ ( బాచి) మహిళ ఉపాధ్యక్షురాలు సౌజన్య, సర్పంచులు జంబుల మురళీకృష్ణ, బెండబోయిన సుహాసిని, సోయం నాగలక్ష్మి, వార్డు మెంబర్లు మచ్చ రాణి, పాశగంటి సంధ్యారాణి, పుష్పవతి పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు (కేసీఆర్) 72వ పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం మండల పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం పార్టీ కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం అభయాంజనేయ స్వామి పిల్లల పార్కు నందు కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ మాట్లాడుతూ ... నిండు నూరేళ్లు తెలంగాణ రాష్ట్ర సాధకుడు పోరాట యోధులు కేసీఆర్ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉండి మూడవసారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా విభాగం, యువజన విభాగం, అన్ని రంగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా కొనసాగిన ఏకైక వ్యక్తి కెసిఆర్

**- తెలంగాణ సాధనకు త్యాగాలకు వెనకాడని నాయకుడు**

**- బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం సాధించాలనే ధ్యేయంతో ఆనాడు పదవులకు రాజీనామా చేసి తెలంగాణ సాధించి సుదీర్ఘకాలం ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగిన ఏకైక వ్యక్తి కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని కొనియాడారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మంగళవారం కేసీఆర్ చిత్రపటానికి ఆయన ఆధ్వర్యంలో పూలమాలవేసి భారీ కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల విముక్తి నుండి ఏళ్ల తరబడి ఉద్యమాలు చేస్తున్న తెలంగాణ ప్రజలకు మార్గంగా పదవులను తృణప్రాయంగా త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ లో నీళ్లు నియామకాలు నిధులు నినాదంతో విముక్తిని కలిగించి రాష్ట్ర సాధనకు ప్రాణత్యాగం కు సిద్ధపడ్డ మహనీయుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నిలిపిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తోకల సతీష్, బాసిపోయిన గంగరాజు, తోకల సాయి, చామకూరి సతీష్, తోకల శివ, నీరుడి జంపన్న, మేకల సతీష్, సంతోష్, సారథి, సారంగా, ఆన్సర్, సంపత్, విష్ణు, గుండె సతీష్, సంతు, బద్రి, సందీప్, కుమార్ స్వామి, విక్కీ శ్రీరామ్ , కాంతారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు జీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక



**భద్రాచలంటౌన్,ప్రభాతవార్త:** భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న జీ.రాము, జీ.లక్ష్మణ్ అనే విద్యార్థులు ఈ నెల 10వ తేదీన జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో హ్యాండ్ బాల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికు ఎంపికయ్యారు. కాగా ఈ నెల 19వ తేదీ నుంచి హైదరాబాద్‌లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ.పద్మజ ,స్టాఫ్ విద్యార్థులను ఎం.రమేష్ (పీడీ)ని అభినందించారు.

## రామయ్య సేవలో ఆదిలాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కే.ప్రభాకర్‌రావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే.దామోదర్‌రావు మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు లక్ష్మీ ✱నగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద కేకును కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు తెలంగాణ సాధన కోసం తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషిసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కన్వీనర్ కో కన్వీనర్ కనితి రాముడు ఎండి జానీ పాషా పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరించటమే మా ధ్యేయం

## - మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య

**అశ్వాపురం ప్రభాతవార్త ఫిబ్రవరి 17 :**

మొండికుంట గ్రామపంచాయతీలో ఆవరణలో ఈరోజు గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీలో ఉన్న నిధులు చేసిన పనుల గురించి వివరించారు.గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు వారి శాఖల ద్వారా గ్రామ ప్రజలకు అందిస్తున్న సేవలు శాఖాపరంగా వారికి ఉన్న సమస్యలను తెలియజేయడం జరిగింది . గ్రామ సభలో పాల్గొన్న గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న డ్రైనేజ్ ,వీధి దీపాలు క్రొత్తగా ఇల్లు నిర్మించుకున్న గృహాలను గ్రామపంచాయతీలో నమోదు చేయుట మరియు బీజీ కొత్తూరులో రహదారి వెంబడి ఉన్న ఇల్లల్లోకి దుమ్ము దూళి రాకుండా నీరు కొట్టించాలని తెలియజేయడం జరిగింది.ఈ గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ ఈ గ్రామ సభలో అధికారులు గ్రామస్తులు తెలియజేసిన సమస్యలపై పరిష్కారం చూడడం కోసం ప్రత్యేక శ్రద్ద పెడుతున్నామని, ప్రజా



సమస్యలను పరిష్కరించడమే మా ధ్యేయమని,ప్రభుత్వం నుండి నిధులు రాగానే అభివృద్ధి పనులు చేపడతామని తెలియజేశారు. గ్రామపంచాయతీకి సహకరిస్తున్న అన్ని శాఖల అధికారులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఉపాధి హామీ ఏపీవో సీతారామయ్య ,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ,ఉప సర్పంచ్ చల్లమల్ల శివకుమార్, వార్డు సభ్యులు తోట చైతన్య, రామిడి శంబారెడ్డి ,మూతి రమణి, రామగిరి శశిరేఖ, కొల్లు మంగమ్మ, ఆకిటి సిద్ధార్థ రెడ్డి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ జన్మదిన వేడుకలు

**పెనుబల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర సీనియర్ నాయకులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారం నాయకులు కోటగిరి సుధాకర్ బాబు నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు మాట్లాడుతూ కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి స్వరాజ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన మహా నాయకుడు కేసీఆర్ అని, మనకు ఎన్నో అభివృద్ధి పనులు చేశారని వెనకబడిన తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఇలాంటి మహానుభావుడి జన్మదిన వేడుకలు చేసుకునేందుకు మాకు ఎంతగానో సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా కేసీఆర్ జీవిత చరిత్ర



సంబంధించిన డైరీ ని, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, చెక్కిలాల లక్ష్మణరావు, కోటగిరి సుధాకర్ బాబు, పెనుబల్లి సర్పంచ్ పాప, లగడపాటి శ్రీను, కోట ప్రభాకర్, కొప్పుల గోవిందరావు, గోదా చెన్నారావు, కోమటి ప్రసాద్, మోరంపూడి మధు, దొడ్డపనేని రవి, నరుకుళ్ళ సత్యం, చింతనిప్పు శ్రీను, ఎస్.కె గౌస్, మొగలిపువ్వు వెంకటేశ్వరరావు, కొల్లి గోపాలరావు, బెల్లంకొండ చలపతిరావు, తడికమళ్ళ శేఖర్, కర్నాటి సత్యనారాయణ, నల్లమోతుల వెంకటేశ్వరరావు, తన్నీరు కృష్ణ, వెంకీ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్



పార్టీ అధ్యక్షులు కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఆ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న తెలంగాణ కలను అలుపెరగని పోరాటం చేసి తెలంగాణను సాధించిన మహనీయులు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కే చెందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ, మేడగం లక్ష్మి నారాయణ రెడ్డి, పొడియం నరేంద్ర,బాలి రెడ్డి, చిన్నపారెడ్డి, వల్లెపు బొబ్బిలి, జక్కం సర్వేస్వరరావు, బొల్లు సాంబ శివరావు, వెంకటరమణ,సలయ్య,10 వార్డ్ మెంబెర్ పాటి అశోక్ యూవజన నాయకులు. భూక్యా కృష్ణ, ఖాదర్,దాసు, శివరామ కృష్ణ, సతీష్, భద్రు, నాగరాజు, గోపి కృష్ణ, గుల్ మొహమ్మద్, నాగేశ్వరారావు అప్పారావు,తోకల శ్రీను, నరసింహ రావు తగిరస దుర్గ, బర్లసత్యనారాయణ, గంగపురి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## - సారపాక టౌన్ పార్టీ ఆధ్వర్యంలో

సారపాక బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను టౌన్ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిఆర్ టీయు అధ్యక్షుడు సాని కొమ్ము శంకర్ శంకర్ రెడ్డి , ముఖ్యఅతిథిగా హాజరై కేకే కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి పథకాలతో ఆయన ప్రత్యేకతను గుర్తుచేస్తాయి అన్నారు, రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందని, తెలంగాణ ప్రజలు కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు, ఈ కార్యక్రమంలో తాళ్ల గొమ్మూరు సర్పంచ్ కృష్ణ వేణి, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, మండల నాయకులు, మండల మహిళా నాయకులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్గానిక్ మిర్చి పండించడం ఆదర్శనీయం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడకుండా కేవలం ఆర్గానిక్ పద్ధతిలో ఆర్గానిక్ మిర్చి 341 రకాలను పండిస్తున్న లక్ష్మీపురం రైతు లక్ష్మి రెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి మంగళవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని కలిశారు. తాను 2009 సంవత్సరం నుండి ఆర్గానిక్ మిర్చి పండిస్తున్నానని ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడకుండా మంచి దిగుబడి సాధిస్తున్నానని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ హర్షం



వ్యక్తం చేస్తూ తాను త్వరలోనే లక్ష్మీపురం గ్రామం వస్తానని మిర్చి పంటను పరిశీలిస్తానని మాట ఇచ్చారు. ఆధునిక పర్యావరణహిత కృషి పద్ధతులతో వ్యవసాయం చేసి పంట దిగుబడి సాధించడం జిల్లా వ్యవసాయ శాఖకు గర్వకారణమని రైతులకు ఆదర్శంగా నిలిచినందుకు అభినందించారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త, ప్రతినిధి ఖమ్మం :**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. అజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి హాజరై కేసీఆర్ జన్మదిన కేకును కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు, పార్టీ కార్యకర్తలకు పంచారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్ రావు పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, ఆరో డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి,23వ డివిజన్ కార్పొరేటర్ మాగబుల్,బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్ నాయక్, రఘునాధపాలెం మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్, రఘునాధపాలెం మండల నాయకులు పిన్ని కోటేశ్వరరావు, మెంటం రామారావు, నగర యువజన విభాగం త్రీ టౌన్ అధ్యక్షులు మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి సకిన, మహిళా విభాగం నాయకురాలు కొల్లు పద్మ,బీసీ సెల్ నాయకులు వీరేంద్ర గౌడ్, యువజన విభాగం నాయకులు కొమ్ము విజేత,తదితరులు పాల్గొన్నారు.



# రాయితీపై వ్యవసాయ రోటావేటర్లు ట్రాక్టర్ పనిముట్లు....

**సత్తుపల్లి ఫిబ్రవరి 17 ప్రభాత వార్త:**

2025 26 ఆర్థిక సంవత్సరానికి గానూ,వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా, సత్తుపల్లి మండలానికి రాయితీపై 8 రోటావేటర్ల 11 ట్రాక్టర్ పనిముట్ల కు బడ్జెట్ రావడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి వై శ్రీనివాసరావు మంగళవారం పత్రికలకుతెలిపారు.కావలసిన రైతులు బుధవారం సాయంత్రం 5 గంటల లోపు, రైతు వేదిక కొత్తూరు నందు దరఖాస్తు లు అందచేయాలని మండల వ్యవసాయ అధికారి . శ్రీనివాసరావు తెలిపారు. కావలసిన రైతు సోదరులు దరఖాస్తు ఫారంతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్(ఆర్సి అగ్రికల్చర్ పర్పస్), ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం (నకళ్ళు), పాసుపోర్ట్ ఫోటోలు అందజేయాలని ఏవో కోరుతున్నారు. అందజేయగలరు.

## అరుణాచలంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

లక్షీ మ్దేవిపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పుట్టినరోజు సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని రాబోయే రోజులలో ముఖ్యమంత్రి కావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తధానంతరం గుడి



ప్రాంగణంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ లక్షీ మ్దేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ముత్యాల రాజేష్, జిల్లా పార్టీ నాయకులు సంకుబాపన అనుదీప్ పాల్గొనడం జరిగింది.




## పాల్వంచలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రత్యేక కార్యక్రమం

పాల్వంచ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

పాల్వంచ, ములకలపల్లి మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు సోమవారం పాల్వంచ సబ్ డివిజన్ కార్యాలయంలో ప్రత్యేక పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వివరించారు. విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ చైర్పర్సన్ వేణుగోపాల్ చారి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 22 ఫిర్యాదులు నమోదయ్యాయి. వాటిలో ముఖ్యమైనవిగా రంగాపురం గ్రామంలో ఇంటి ముందున్న విద్యుత్ స్తంభాన్ని ప్రక్కకు జరపడం, సూరారం, పాండురంగాపురం గ్రామాలలో ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీ పెంచడం కోసం దరఖాస్తులు చేశారు. అలాగే పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లపై నుంచి వెళ్తున్న 33 కెవి విద్యుత్



లైన్లను తొలగించాలని రెండు దరఖాస్తులు రాగా, ములకల్పల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో చనిపోయిన గేదెకు ఎక్స్గ్రేషియా కోసం ఒక దరఖాస్తు వచ్చింది. ఫిర్యాదులన్నింటినీ స్వీకరించిన అధికారులు వాటిని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డివిజనల్ ఇంజనీర్ ,పి ఎస్ వి ఎస్, నందయ్యా తో పాటు ఇతర హాజరయ్యారు.

## టిబిజికెఎస్ ఆధ్వర్యంలో మాజీ సీఎం జన్మదిన వేడుకలు..

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



టిబిజికెఎస్ కొత్తగూడెం కార్పొరేట్లో వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్పొరేట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. నాయకులు మాట్లాడుతూ... కేసీఆర్ గారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని రాబోయే రోజులలో మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలని మాట్లాడటం జరిగినది. ఈ రోజుల్లో సింగరేణిలో 20వేల మంది పైచిలుకు యువ ఉద్యోగులు పనిచేస్తున్నారు అంటే దానికి కారణం కేసీఆర్ గారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కేంద్ర వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ వాసికర్ల కిరణ్ కుమార్ గారు, సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్ , సెంట్రల్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ సూరజ్, సివిల్ ఇంజనీరింగ్ పిట్ కార్యదర్శి మోయ సూర్యనారాయణ, మెయిన్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ జై పాల్, అమర్, శ్రవణ్, రమేష్, ఎలిది వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది..

## మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు లొంగుబాటు...

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు మంగళవారం జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. జిల్లా పోలీసులు, 81, 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయుత కార్యక్రమం ద్వారా ఏరియా కమిటీ సభ్యుడు తాటి మూక అలియాస్ చూటే లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలిశాడు. ఆపరేషన్ చేయుట ద్వారా గత ఎడాది జనవరి నుండి ఇప్పటివరకు 309 మంది మావోయిస్టుల సభ్యులు వివిధ హోదాల్లో కలిసినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖ సిలిండర్ పాలసీ అనుకూలంగా ఆపరేషన్ చేయుత ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, దీనిలో భాగంగా ఇతను జిల్లా పోలీసుల ముందు లొంగిపోవడం జరిగిందని, మిగిలిన మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయి శాంతియుత జీవనం గడపాలని పోలీస్ శాఖ ద్వారా ఆయన విజ్ఞప్తి చేశారు.

## చీఫ్ జస్టిస్‌కి వినతి పత్రం

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ల సమాఖ్య ప్రతినిధులు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలసి న్యాయవాదుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన వినతి పత్రం సమర్పించారు. న్యాయవాదులపై పెరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టాన్ని తక్షణం అమలు చేయాలని కోరారు. హెల్త్ కార్డులు, బీమా పెంపు, సంక్షేమ నిధి, నోటరీ నియామకాలు వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ వినతి పత్రాన్ని ప్రజాహిత వ్యాజ్యంగా స్వీకరించి ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన



కార్యదర్శి ఎన్ అమరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పాల్వంచలో పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన ప్రారంభం

పాల్వంచ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :



పాల్వంచ మండల పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన మంగళవారం నుంచి ప్రారంభమైంది. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమం కోసం మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లతో ప్రత్యేకంగా 8 పరిశీలనా బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ప్రతి పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు కేటాయించిన అంతర్గత మార్కుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. విద్యా వర్గాల సమాచారం ప్రకారం, పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి సబ్జెక్టుకు 80 మార్కులు థియరీ పరీక్షకు కాగా, మిగిలిన 20 మార్కులు అంతర్గత మూల్యాంకనం (ఇంటర్నల్) ద్వారా నిర్ణయిస్తారు. ఈ 20 మార్కుల కేటాయింపు ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన నాలుగు ఫార్మేటివ్ అసెస్మెంట్ (ఎఫ్ ఏ) పరీక్షలు, విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్ వర్క్, నోటు పుస్తకాల్లోని రచనా నైపుణ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఏర్పాటు చేసిన బృందాలు ప్రతి పాఠశాలలోను ఈ మార్కుల కేటాయింపు నియమబద్ధంగా, పారదర్శకంగా జరిగిందా లేదా అనే విషయాన్ని తనిఖీ చేస్తున్నాయి. ఈ పరిశీలన విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకు, మూల్యాంకన ప్రక్రియలో నాణ్యతను పెంపొందించే దిశగా చేపట్టిన చర్యగా విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ పరిశీలన ప్రక్రియ కొనసాగనుంది.



## కేక్ కట్ చేసి మొక్క నాటిన కాపు కృష్ణ

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

రామవరం టిబిజికెఎస్ లో వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పితామహుడు తొలి ముఖ్యమంత్రి బాపు కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మొక్కనాటి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ పాల్గొని కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ... కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని రాబోయే రోజులలో మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రి కావాలని సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా 17వేల మంది పైచిలుకు యువ ఉద్యోగులు ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగింది, ఎక్స్టర్నల్ గా 5000 పైచిలుకు ఉద్యోగాలు కనిపించడం జరిగింది గతం లో పెండింగ్ ఉన్న 3200 పై చిలుకు ఉద్యోగులు ఒకే దెబ్బ కు ఇవ్వడం జరిగింది. దాదాపు కొత్త కార్మికులు 25 వేల మంది పనిచేస్తున్నారు అంటే దానికి ఒకే ఒక్క కారణం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మాత్రమే తనకు తెలంగాణ మీద సింగరేణి మీద ప్రేమ ఉన్న తెలంగాణ సింగరేణి బాగుండాలని కోరుకునే మొదటి వ్యక్తి కేసీఆర్ ప్రజల మంచి కోరుకునే వ్యక్తి ఎప్పటికీ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ఎప్పటికీ ప్రజలకు అండదండ కేసీఆర్ అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, బోరింగ్ శంకర్, విజయ్ కుమార్, వెంకటేష్, కోటేశ్వరరావు, రాజేష్, తిరుపతి, షోయబ్, షణ్ముఖ అమన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.



## సత్తుపల్లి మున్సిపల్ వార్డు కౌన్సిలర్లకు సన్మానం...

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

సత్తుపల్లి మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు బండారు శరత్ చంద్ర, గ్రాండ్ మోలాలి లను మంగళవారం జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎం.డి. గౌస్ పాషా వారిని శాలువాతో సన్మానించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫయాజ్, షేక్ ఆన్స, ముజాహిద్, అల్లావుద్దీన్, ఫిర్దోస్, షాను, పాల్గొన్నారు.



# బాణాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు

**ముదిగొండ ప్రభాతవార్త:** బాణాపురం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ముందుగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. గ్రామస్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. "జై కేసీఆర్ – జై తెలంగాణ" నినాదాలతో గ్రామం మార్మోగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ వంటి అనేక సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ జాతిపితగా పేరుపొందిన కేసీఆర్ దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో



ఉండాలని గ్రామ శాఖ సభ్యులు ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.




# శాంతి నిలయంలో ఘనంగా కే.చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు

**– తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన త్యాగాలు మరువలేనివి**

**– మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ**

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శాంతి నిలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి శాంతినికేమైనా బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. మండలంలో పలుచోట్ల విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసి, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కేసీఆర్ దూరదృష్టి కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. రైతు, పేద, బలహీన వర్గాల సంక్షేమమే ఆయన లక్ష్యమని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు , మండల నాయకులు పారా ప్రసాద్, కాకాని శ్రీనివాసరావు ,బెజవాడ



మల్లికార్జునరావు, గుండపనేని సుధాకర్ రావు ,రెడ్డి బోయిన ఉద్దండు ,వెంగళ కనకయ్య, కార్మిక సంఘం మండల అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు, యువత అధ్యక్షులు షేక్ నజీర్ ,చిలకా నాగరాజు , బోనకల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు యార్లగడ్డ కుమారి, మరిదు శేషు, అంతోటి శ్రీను, అంతోటి సునీత, మేరా సాహెబ్, జరుపల లావణ్య, తాళ్లూరు జ్యోతి, షేక్ నౌషిన్, ఫోటో స్టూడియో ప్రసాదు, మీరా, బాధావతు గంగు, బుక్య శ్రీను, జరపాలా శివకృష్ణ, చేబ్రోలు నాగరాజు, మరిదు శివ మరియు పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు, యువకులు పాల్గొన్నారు. శాంతి నిలయం పరిసరాలు కేసీఆర్ జయజయధ్వానాలతో మార్మోగాయి.

# సౌర విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ వ్యవస్థ సామర్థ్య మెరుగుపై విద్యుత్ అధికారులు సమీక్ష

**బోనకల్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గల ఎస్సార్ కళ్యాణ మండపం నందు మంగళవారం నాడు టిజి ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ ఐపిసి వెంకటరమణ,చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ కె.రాజు చౌహాన్ అధ్యక్షతన డిఎం/రెడ్కో, సూపర్డెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ రీజనల్ ఇంజనీర్ సబ్ ఇంజినీర్లు, ఎన్పీడీసీఎల్ సిబ్బంది వెండర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు ఖమ్మం జిల్లా పరిధిలోని మోడల్ సోలార్ పథకం కింద గృహ వినియోగదారుల కోసం 2 కిలోవాట్ ఆన్ గ్రిడ్ సౌర విద్యుత్ వ్యవస్థలు మరియు వ్యవసాయ మోటర్లకు 7.5 కిలోవాట్ గ్రౌండ్ మౌంటెడ్ సౌర ప్లాంట్ల వ్యవస్థ బలోపేతంపై జరిగింది. సమావేశంలో విద్యుత్ వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, సాంకేతిక అంశాలపై చర్చించడం, భద్రతా ప్రమాణాలు పాటించడం మరియు పనుల అమలును వేగవంతం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గృహ స్థాయిలో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా పునరుత్పాదక శక్తి వినియోగం అభివృద్ధి చెందుతుందని అధికారులు తెలిపారు. అన్ని సంబంధిత అధికారులు మరియు వెండర్లు



సమన్వయంతో పనిచేసి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఈ.శ్రీనివాసా చారి డివిజనల్ ఇంజనీర్స్ ఓ ఎండమ్ సత్యనారాయణ, మధిర డివిజనల్ ఇంజనీర్ బి. శ్రీనివాసరావు, రెడ్కో మేనేజర్ పి.అజయ్,ఏడీఈలు బోనకల్ వైవీ ఆనంద్ కుమార్,మధిర అనురాధ, ఏఈ టి. మనోహర్, సబ్ ఇంజనీర్ హరి ప్రవీణ్, పలు మండలాల ఏఈలు సబ్ ఇంజనీర్లు బోనకల్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- కేసిఆర్ జననం తెలంగాణ రాష్ట్రం ప్రజలకు వరం**

చంద్రుగొండ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 72వ జన్మదిన వేడుకలు చంద్రుగొండ, మండలంలో ఘనంగా నిర్వహించినారు మంగళవారం మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు జన్మదినాన్ని పండుగ వాతావరణంలా నిర్వహించారు. మండల కేంద్రాల్లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పార్టీల మండల అధ్యక్షులు ధారా వెంకటేశ్వరరావు (బాబు) భారీ కేకును కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....కేసీఆర్ జననం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వరమని, ఆయన కారణజన్ముడని అన్నారు. 68వ పుట్టినరోజు వేడుకలను మూడురోజులపాటు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. జిల్లా ప్రజల పక్షాన కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి. దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. కేసీఆర్ తెలంగాణ ఆస్తి అని, కేసీఆర్ పుట్టిన గడ్డపై పుట్టడం మన అదృష్టమన్నారు. ఎందుకు మా గడ్డపై ఆయన పుట్టలేదని ఇతర ప్రాంతాలవారు భావిస్తున్నారని అన్నారు. కేసీఆర్



జన్మదినం ఫిబ్రవరి 17 కోసం తెలంగాణతో పాటు దేశ, ప్రపంచంలోని ప్రతి తెలంగాణ బిడ్డ ఎదిరిచూస్తున్నారని చెప్పారు. అన్ని మతాలవారు వారివారి పండుగలతోపాటుగా కేసీఆర్ జన్మదినం పండుగను పెద్దపండుగగా భావిస్తారని అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆశీర్వాదం, అమ్మవారి ఆశీర్వాదం, తెలంగాణ ప్రజల ప్రార్థనలు, దీవెనలు కేసీఆర్‌పై చిరకాలం ఉంటాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల్లోనే రాష్ట్రాన్ని దిగ్విజయంగా అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఆయన నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

మధిర ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మంగళవారం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి మధిర ఇంచార్జ్ మాజీ జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వమనీ, ఆగిపోయిన సంక్షేమాన్ని పరుగులు పెట్టించటం జరుగుతుందని అన్నారు. తెలంగాణ సాధకుడైన కేసీఆర్ లాంటివాళ్ళు తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ జాతి అభివృద్ధి కోసం మరింతకాలం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు పేర్కొన్నారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఎన్నంశెట్టి అప్పారావు ను సన్మానికే ఎన్నికలలో వివిధ వార్డుల్లో పోరాటం చేసి ఓడిపోయిన అభ్యర్థులకు కూడా సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో మధిర మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మధిర మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు మాజీ సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్ కర్నాటి శ్రీనివాసరావు కంచం గోపి రాయబారపు పుల్లారావు బొగ్గుల వీరారెడ్డి ఎస్టి ఇక్బాల్ అబ్దుల్ కురేశ్ మెట్టల ప్రసాద్ దామా శేషగిరి ధీరావత్ మాధవి లక్మల వెంకటేశ్వరరావు మందడపు శ్రీనివాసరావు పెదపూడి సుధాకర్ మిరియాల సీతారామయ్య మార్త అప్పారావు అంగడాల పార్వతి పరిష నాగలక్ష్మి బత్తుల శ్రీనివాసరావు రంజిత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెంట్లం గ్రామంలో కల్వకుంట్ల చంద్రశేఖరుడి జన్మదిన వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపకుడు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. 72వ పుట్టినరోజు వేడుకలను. తెలంగాణ ప్రాంతీయ పార్టీ శ్రేణులు అత్యంత సంబరంగా మంగళవారం జరుపుకున్నారు. మండలంలోని పెంట్లం గ్రామపంచాయతీలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా కలిసి ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి. జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాబోయే రోజుల్లో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని. ప్రగాఢ నమ్మకాన్ని పలువురు నాయకులు వ్యక్తపరిచారు. బిఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల చంద్రశేఖరుడి పాలనలో రైతులు సంతోషంగా సుభిక్షంగా ఉన్నారని. రైతుల కష్టాలను ఆలకించి. సకాలంలో రైతు బంధు ఇచ్చిన మహానుభావుడని పేర్కొన్నారు. జన్మదిన కార్యక్రమంలో సర్పంచ్ కారం శివ, ఉపసర్పంచ్ తేజావత్ వస్త్రం, నాయకులు భూపతి నరసింహారావు, మాచనేని శరత్ ,బత్తుల వెంకన్న, సవలం ప్రకాష్, బోలె స్వామి, బాలె కృష్ణ, గౌర వెంకటకృష్ణ, గౌర మహేష్, తాటికొండ బ్రహ్మం, గౌర వెంకటేశ్వర్లు, ఒగ్గు నాగేష్, యువకులు తేజావత్ శివ, గుగ్గులోత్ బాబురావు, కొర్సా నాగరాజు తదితర కార్యకర్తలు నాయకులు ఉన్నారు.



# ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...

**- ఈ నెల 25 నుంచి మర్చి 18 వరకు పరీక్షలు...**

**- పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163బి అమలు**

**- కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ పరీక్షలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్తో పాటు సంబంధిత విభాగాధిపతులను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా అనుభవం కలిగిన ఇన్విజిలేటర్లను నియమించాలని ఆదేశించారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో పూర్తి అప్రమత్తత పాటించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల నిల్వ, పంపిణీ, రవాణా ప్రక్రియలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూమ్లను ఏర్పాటు చేసి భద్రత మధ్య రవాణా నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి అమలు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల ప్రాంతంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షలు ముగిసిన అనంతరం జవాబు పత్రాలను అత్యంత



జాగ్రత్తగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సంబంధిత మూల్యాంకన కేంద్రాలకు పంపించేందుకు పోస్టల్ శాఖ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జవాబు పత్రాల సీలింగ్, భద్రతా తనిఖీలు, రవాణా ప్రక్రియలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని, నిర్ణీత కాలవ్యవధిలో గమ్యస్థానాలకు చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష నిర్వహించు రోజుల్లో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచనలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు కల్పించి, ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష రాయనున్న విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం ఒక గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఇంటర్మీడియెట్ పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, వైద్యశాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, పోస్టల్ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణా జాతిపిత బాపు కెసిఆర్ పుట్టిన రోజు

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కొత్తగూడెం తెలంగాణా భవన్ లో తెలంగాణా జాతిపిత బాపు కెసిఆర్ పుట్టిన రోజు సంబరాలు జరిగాయి. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి నేతృత్వంలో ఘనంగా కెసిఆర్ బర్తడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు కార్యకర్తల సమక్షంలో బర్తే కేక్ కట్ చేసి అనంతరం కెసిఆర్ ఉద్యమ స్మృతులను గుర్తుకు చేసుకున్నారు. కాపు సీతాలక్ష్మి తెలంగాణ భవన్ ఆవరణంలో కెసిఆర్ లాంగ్ లీవ్ అంటూ నినాదాలు చేస్తూ మొక్కను నాటి బాపు కెసిఆర్ నిండు నూరేళ్లు జీవించాలని నిండు మనసు తో ఆమె కోరుకున్నారు. బంగారు తెలంగాణ బాపు వల్లనే సాధ్యమవుతుందని, తెగింపు, కొట్లాడే ధైర్యాన్ని తెలంగాణా ప్రజలకు అలవాటు చేసింది బాపు



మాత్రమేనని సీతా లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర నాయకులు ఉద్యమ నేత వనమా రాఘవేందర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాధవత్ శాంతి, రుక్మంగాధర్, ప్రసాద్, వేణు, బి శ్రీను, అహ్మద్, శ్రీధర్,పూర్ణ,శ్రీకాంత్ రామాకాంత్, వైల్డ్ ఫైర్ కన్ని, సర్పంచ్ లు శ్రీకాంత్, కార్పొరేటర్ లు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదేళ్లుగా పడిగాపులు...

**- వితంతు పింఛన్ మంజూరులో అధికారులు అలసత్వం...**

**- కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం...**

**- ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వృద్ధ మహిళా...**





**పాల్వంచ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ఆరు పదులు దాటిన వయస్సు ఆమెది.. ఐదేళ్ల క్రితమే భర్త చనిపోయాడు.. కూలి నాలి చేసుకుంటే కానీ గడవని కుటుంబం వారిది. వారికి పుట్టిన ఒక్కగానొక్క కుమార్తె కూలి పనులు చేసుకొని తల్లి ఆలనా పాలన చూసుకుంటుంది. వృద్ధాప్యంలో అనారోగ్య సమస్య ఆమెను పట్టిపీడిస్తోంది. ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్ అందింతే కొంచమైనా ఆ కుటుంబానికి ఆసరాగా ఉంటుందని భావించి ఐదేళ్లుగా కార్యాలయాలు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయినా ఏ ఒక్క అధికారి కూడా కనికరించడం లేదు. తన భర్త చనిపోయాడు... వితంతు పింఛన్ మంజూరు చేయాలని అధికారుల కాళ్ళ వేళ్ళ పడి వేడుకున్న ఫలితం శూన్యం అవుతుంది. దిక్కుతోచని స్థితిలో దీనంగా ఉన్న ఆ కుటుంబాన్ని ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం గాంధీనగర్కు 44 వ డివిజన్ కు చెందిన దొమ్మాటి పద్మ అనే నిరుపేద మహిళ భర్త చనిపోయి 5 సంవత్సరాలు గడుస్తున్నా వితంతు పింఛన్ రావడం లేదు. సదరు మహిళకు పింఛన్ కోసం గతం లో కూడా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాల్వంచ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వితంతు పింఛన్ మంజూరు చెయ్యాలని కోరటం జరిగినది. కానీ పింఛన్ మంజూరు కాకపోవడం బాధాకరమని పొనిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దొమ్మాటి పద్మ భర్త దొమ్మాటి మొగిలయ్య 29122020 తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని, ఆ వెంటనే ఆమె పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటివరకు పింఛన్ మంజూరు కాలేదని అన్నారు. ప్రస్తుతం ఆమె తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతుందని, ఆమెకు ఒక్క కుమార్తె ఉందని ఆమె కూలి పనులు చేస్తూ తల్లిని పోషిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మానవీయ దృక్పథంతో స్పందించి, అర్హత ఉన్న వితంతు మహిళ దొమ్మాటి పద్మ కు తక్షణమే పింఛన్ మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, బాధిత మహిళకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చింతల చెరువు తులసమ్మ,బొంకూరి బుచ్చమ్మ,కొత్తపల్లి విజయ్,బాలాజీ నాయక్ లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఎన్కె నగర్లో కెసిఆర్ జన్మదిన వేడుకలు..

**చుంచుపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర



అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆదేశానుసారం మాజీ మంత్రి వనమా, జిల్లా అధ్యక్షుడు రేగా నాయకత్వంలో ఎన్ కె నగర్ గ్రామపంచాయతీలో కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేసారు. మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, ఎన్ కె నగర్ సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, మనోజ్, నవీన్, అప్పన్న, జావిద్, నాగరాజు, పవన్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫామ్ సిబ్బందికి శిక్షణ ఎంతో అవసరం...

**- ఎస్ అండ్ పిసి సిబ్బందికి నాలుగు రోజుల శిక్షణా తరగతులు ప్రారంభం**

కొత్తగూడెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులలో భాగముగా 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు కొత్తగూడెం ఎస్ పిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించే 54 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చెసి శుభాకాంక్షలు తెలిపిన గులాబీ సైన్యం**

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 17(ప్రభాతవార్త):**
భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ రెండవ డివిజన్ పాండురంగాపురంలో స్థానిక కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకై కెసిఆర్ చేసిన కృషి మరవలేనిదని, పేదల కోసం రైతుల కోసం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా అందుచేయని తెలిపారు. కెసిఆర్ ఆశయ



సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాండురంగాపురం బి.ఆర్.ఎస్ కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# జేఈఈ మెయిన్స్‌లో న్యూవిజన్ సంచలనం

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో న్యూ విజన్ విద్యార్థులు సంచలన విజయని సొంతం చేసుకున్నారు. తమ విద్యార్థులు విజయకేతనం ఎగరవేయడం పట్ల న్యూవిజన్ విద్యాసం స్థల చైర్మన్ సీహెచీకే.ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యుత్తమంగా 99 పర్సంటైల్ 13 మందికి, 98 పర్సంటైల్ 26 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇందులో ఏపూరి నిహంత్ 99.89 పర్సంటైల్, రాయపూడి సాత్విక్ కుమార్ 99.85, పోట్ల జీవన్ 99.82, వేమూరి రిషికార్తిక్ 99.80, తూము నాగేందర్ 99.74, మారే మళ్ల లోకేష్ 99.70, తాళ్లూరి రేవంత్ కుమార్ 99.56, మహ్మద్ రెహాన్ షేక్ 99.49, దీవెల మోహన్ 99.47, మహ్మద్ రిజా సిమ్రా 99.39, బయ్యారపు రేవంత్ ప్రసాద్ 99.25, సత్యాల సిరిసంజన 99.12, కొమ్మినేని మోక్తిక 99.02, కనక మేడల రిత్విక్ చౌదరి 98.87, షేక్ షాహిద్ 98.87, బానోత్ శ్రీకరణ్ 98.57, కొత్తకొండ నాగ చైత్రిక్ని



విద్యార్థులతో చైర్మన్ సీహెచ్ జీకే.ప్రసాద్, ప్రసాద్, డైరెక్టర్ కార్తీక్98.50, కొళ్లూరి రూపిక 98.42, షేక్ సైఫ్ ఉల్ అజ్మాణ్ 98.41, మూడ్ చరణ్ చౌహాన్ 98.37, అను మోలు శ్రావణ్ 98.16, మాధవరపు నాగ వెంకట సాయిచరణ్ 98.13, కోట సాయిసాత్విక్ 98.10, ఉప్పునూరి మన్వితారెడ్డి 98.26, బొల్ల నాగసాయి జస్వంత్ 98.31పర్సంటైల్ సాధించారని వెల్లడించారు. అకడమిక్ డైరెక్టర్ సీహెచ్.కార్తీక్, డైరక్టర్ సీ.హెచ్.గోపిచంద్, డీన్ శ్రీధర్, ప్రిన్సిపాళ్ల బ్రహ్మాచారి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# న్యాయస్థానం ఆదేశాలను గౌరవించాలి

**- పోలీసుల జోక్యం మానుకోవాలి**

**- ఇళ్లస్థలాలకు వెంటనే నీటి, విద్యుత్ వసతి కల్పించాలి**

**- జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి**

**ఖమ్మం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
కోర్టు ఆదేశానుసారం భూదాన భూముల్లో పేదలు ఇళ్లస్థలాలను నిర్మించుకున్నారని, వారికి వెంటనే నీటి వసతి, కరెంట్ సౌకర్యం తక్షణమే కల్పించాలని మాజీ హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 2014లో వెలుగుమట్ల భూదాన భూమిని పేదల ఇళ్లస్థలాల కోసం కేటాయించబడిందని, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ ఇళ్లస్థలాలకు కనీస వసతులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిరక్ష ్యం చేయడం వారిని అక్కడ నుండి వెళ్లగొట్టేందుకు పోలీసుల ద్వారా బెదిరించే కార్యక్రమాలు చేయడం బాధాకరమని అన్నారు. భూదాన భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో రాజకీయ నాయకులు ఉన్నట్లు ఆరోపించారు. అట్టి భూమి నుండి పేదలకు భయభ్రాంతులకు గురి చేసి వెళ్లగొడితే ఆ భూమిని కబ్జా




చేసే అవకాశం ఉంటుందని అనుకోవడం అమాయకత్వమన్నారు. జిల్లా అధికారులు కోర్టు ఆదేశాలను అనుసరించి వెలుగుమట్ల భూదాన భూముల్లో ఇళ్లస్థలాలు ఏర్పాటు చేసుకున్న వారికి తక్షణమే సౌకర్యాలు కల్పించాలని కోరారు. విజ్ఞతతో రాజ్యాంగం ప్రకారం కోర్టు ఆదేశాలను అనుసరించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భారత, చైనా మిత్రమండలి ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి డి.విజయేందర్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు భద్రు నాయక్, బిసి, ఎస్సి, ఎస్టి జెఏసి నాయకులు రాంబాబు, యర్రా బాబు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- సింగరేణి మండలం బాజు మల్లాయి గూడెం, రేలకాయపల్లి గ్రామాల భూ నిర్వాసిత రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం మంజూరు చేసి, భూనిర్వాసితుల ఖాతాలకు జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ కు సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించామని అన్నారు. ప్రాజెక్ట్ రావాలని, అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, భూసేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది, అక్కడి భూములు సారవంతం అవుతాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణాలకు సెపరేట్ గా పరిహారం అందించామని అన్నారు. సుబాబుల్ చెట్లకు అటవీ శాఖ చే అంచనాలు చేయించి, పరిహారం అందించామన్నారు. రైతుల కోరిక మేరకు అటవీశాఖ అధికారులచే మరోసారి పరిశీలనలు చేసి, సుబాబుల్ చెట్ల విషయమై తగు న్యాయం చేస్తామన్నారు. కలెక్టర్ గా తనకున్న అధికారాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు గరిష్ట పరిహారం అందజేసినట్లు, భూ నిర్వాసిత రైతులందరూ అంగీకరించి, భూ సేకరణకు సహకరించాలని, పనులకు ఆటంకం కల్గించవద్దని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఇఇ కె. బాబూరావు, డిఇ ఎస్. కిషోర్, సింగరేణి మండల తహసీల్దార్ ఆనంతుల రమేష్, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి "యలమందల" ఆపన్నహస్తం

**- నెలకు సరిపడా నిత్యావసర సరుకులు**

**- పేదలకు యలమందల జగదీష్ సేవలు ఆదర్శప్రాయం**

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 17(ప్రభాతవార్త):**



ఆపదలో ఉన్న ఓ పేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం, ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్న మంచి మనసున్న నాయకులు, నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్. ఖమ్మం కార్పొరేషన్ ఒకటి ఒకటి డివిజన్ కైకొండాయిగూడెం కు చెందిన ఆంగోత్ భద్రు అంధుడు. అతనికి ప్రమాదం లో కాలు విరిగి ఇంపెక్షన్ తో నడవలేని పరిస్థితిలో కుటుంబ భారంతో ఉన్నాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు. కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. భద్రు కుటుంబ పరిస్థితిని గమనించిన నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మానవత్వంతో మంగళవారం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా నెలకు సరిపోయే నిత్యావసర వస్తువులు, 25కిలోల బియ్యంతో పాటు 2వేల రూపాయల నగదు అందించి మానవత్వం చాటుకున్నారు. పేద కుటుంబానికి సాయం అందించిన యలమందల జగదీష్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, లాంబాడీ హక్కుల పోరాట సమితి భద్రు నాయక్, నూర్ భాషా జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా, నూర్ భాషా అధికార ప్రతినిధి అన్వర్ పాషా, ఆంగోతు కిషోర్, తేజావత్ రాంకోటి, వీరస్వామి, పుల్లయ్య, శ్రీనివాస్, ఉబ్బనపల్లి రాము, తేజావత్ రమేష్, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రమాణ స్వీకారం చేసిన మున్నూరుకాపు సోదరి, సోదరులకు శుభాకాంక్షలు: శెట్టి రంగారావు...



**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 17(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో ఏడు కార్పొరేషన్లకు, 116 మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలలో మున్నూరు కాపు కుల బాంధవులు సోదరీ, సోదరులుగా గెలుపొందిన అభ్యర్థులు మేయర్లు, డిప్యూటీ మేయర్లు ,కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు ,వైస్ చైర్మన్లు , కౌన్సిలర్లు గా ప్రమాణ స్వీకారం చేసిన వారందరికీ రాష్ట్ర మున్నూరు కాపు కన్వీనర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శెట్టి రంగారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మున్నూరు కాపు కులస్తులు ఇంకా మిగిలిన నాలుగు ఐదు కొన్ని పెండింగ్లో ప్రమాణ స్వీకారం ఉన్నా కార్పొరేషన్ చైర్మన్లు గా మరియు మున్సిపల్ చైర్మన్ లు గా ఎన్నుకోబడేది ఉన్న వారందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని ఈ సందర్భంగా శెట్టి రంగారావు సంతోషం వ్యక్తం చేసినారు.

## ఆయురారోగ్యాలతో నిండా నూరేండ్లు జీవించాలి

- మణుగూరులో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా ప్రత్యేక పూజలు
- బాలవెలుగులో చిన్నారులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:** మణుగూరులో పినపాక మాజీ



ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ఉద్యమ వీరుడు, మలి దశ ఉద్యమకెరటం,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరులోని శ్రీ సాయి నాధుని ఆలయం లో కేసీఆర్



ఆయురారోగ్యాలతో నిండా నూరేండ్లు జీవించాలని, మరల మూడోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షి స్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మణుగూరు ఏరియా సీ టైప్ గేటు ఎదురుగా గల బాలవెలుగు స్కూలులో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ అందజేసి సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు,టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి పోషం నరసింహారావు, నూకారపు రమేష్, ఎడ్ల శ్రీనివాస్, తాళ్ళపల్లి యాదగిరి గౌడ్, ఆడపా అప్పారావు, ముద్దంగుల కృష్ణ, మోలాన, అక్కి నరసింహారావు, వేల్పుల సురేష్, చెన్నకేశవులు, క మ్మంపాటి శ్రీను, బుద్ధుల ప్రసాద్, శ్రీను, జావీద్ పాషా, మేకల రవి, ముత్యాలమ్మ నగర్ సర్పంచ్ కొమరం జంపేశ్వరి, యూత్ అధ్యక్షులు బోశెట్టి రవి, గుర్రం సృజన్, జక్కం రంజిత్ తదితరులు పాల్గొన్నారు




## మహిళలు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:



మణుగూరులోని రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు అధ్యక్షురాలు పూనెం సరోజ తెలిపారు.ఆమె మంగళవారం మణుగూరులోని ఆ సంఘం కార్యక్రమంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో వారి తల్లి గురిజాల లక్ష్మీ మ్మ జ్ఞాపకార్థం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిష్ణాతురాలైన శిక్షకురాలితో మార్చి 8న ప్రారంభమయ్యే కుట్టు శిక్షణా కేంద్రానికి ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 25 నుంచి మార్చి 5 వ తేదీ లోగా స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు. నిరుపేద మహిళలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని, 3 నెలల అనంతరం సర్టిఫికెట్ అందించనున్నట్లు ఆమె తెలిపారు.

## మంచినీటి ఎద్దడి రానివ్వద్దు

- అవసరమైన చర్యలు తీసుకోవాలి
- సమన్వయంతో అధికారులు పనిచేయాలి
- పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:





పినపాక నియోజకవర్గంలో ఎండాకాలంలో ఎక్కడా కూడా మంచి నీటి ఏద్దడి రాకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు ముందస్తుగా తీసువాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు నియోజకవర్గం లోని ఆర్ డబ్ల్యూ ఎస్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో పాటు మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తాగునీటి కొరత తలెత్తకుండా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, కరకగూడెం, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని ప్రతి గ్రామంలో వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అన్నారు. సమగ్ర నీటి సరఫరా ప్రణాళిక, పైప్‌లైన్ల ద్వారా సరఫరాతో పాటు అవసరమైతే వాటర్ ట్యాంకర్లు, గ్రామీణ ప్రాంతాల్లో హ్యాండ్‌పంపుల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అన్నారు.ఈ ఎండాకాలంలో ఎటువంటి నీటి ప్రభావం ప్రజలపై పడకూడదని అన్నారు . సాంకేతిక సమస్యల తక్షణ పరిష్కారం, పైప్‌లైన్ లీకేజీలు, మోటార్ల లోపాలు, ఓవర్ హెడ్ ట్యాంకుల మరమ్మతులు, పనిచేయని బోర్ పంపులు, హ్యాండ్‌పంపుల దెబ్బతినడం వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు.నిధుల భరోసా మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాల వివరాలు ఇవ్వాలని . అవసరమైన నిధులు తీసుకువస్తా అని, ప్రజలకు మంచి నీరు అందించడం అధికారుల బాధ్యత అని అన్నారు. ఎక్కడ కూడా నిధుల కొరత పేరుతో పనులు ఆగిపోకూడదని అన్నారు.. అన్ని నీళ్ల ట్యాంకులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, కోతులు నీళ్ల ట్యాంకులోపలకు రాకుండా మూతలు ఏర్పాటు చేసుకోవా లని అన్నారు. ప్రతి ఇంటికి మంచి నీరు అందాలని, 118 గ్రామం పంచాయతీల్లో ఉన్న 57501 ఇండ్లకు నీరు సరఫరా అవుతున్నట్లు, కొత్తగా 1070 ఇండ్లకు పంపు కనెక్షన్లు ఇవ్వాలని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్కూల్స్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు మంచి నీరు అందేలా చూడాలని అన్నారు. నెలవారీ మెయింటెనెన్స్ పద్ధతి, నీటి ట్యాంకులు, బోర్లు, మినీ వాటర్ సప్లై స్కీమ్స్, మిషన్ భగీరథ పైప్‌లైన్లను ప్రతి నెలా సాంకేతికంగా తనిఖీ చేసి మెయింటెనెన్స్ రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయి అప్రమత్తవచ్చే మూడు,నాలుగు నెలలు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సమస్యలకు వెంటనే స్పందించాలని,అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. శాఖల సమన్వయం అవసరం ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందించాలన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. వేసవిలో నీటి సమస్య రాకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం అని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ తిరుమలేష్, డీఈ బ్రహ్మదేవ్, మహేందర్, పద్మావతి, ఎంపీడీవోలు, ఎంపిఓలుమణుగూరు మున్సిపాలిటీ కమిషనర్,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన సదస్సు

**అశ్వాపురం ప్రభాతవార్త ఫిబ్రవరి 17:** మొండికుంట గ్రామపంచాయతీని ఐటీసీ బంగారు భవిష్యత్ - వాష్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో హబ్ గ్రామ పంచాయితీగా అభివృద్ధి చేయడం జరిగింది మరల ఘనవ్యర్థాల నిర్వహణ పూర్తి స్థాయిలో అమలు చేయుటకై సి ఓ ప్రమోద్ ఆధ్వర్యంలో పారిశుధ్య కమిటీ బలోపేత కార్యక్రమం నిర్వహించబడింది.ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామంలో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, శుభ్రత, వ్యర్థాల నిర్వహణ మరియు ప్రజారోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కమిటీ ద్వారా గ్రామంలో నీటి వనరుల సంరక్షణ, శుభ్రమైన తాగునీటి అందుబాటు, మరియు పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు.గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీకి గ్రామ సర్పంచ్ గారు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. వార్డ్ సభ్యులు, మహిళా ప్రతినిధులు మరియు ఇతర స్థానిక ప్రతినిధులు కమిటీ సభ్యులుగా పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరించనున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు వారి బాధ్యతలు, కర్తవ్యాలు మరియు గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరంగా మార్గనిర్దేశం చేయబడింది.ఈ కార్యక్రమం ద్వారా మొండికుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అవసరమైన చర్యలు చేపట్టబడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామ సభ లో ఘన వ్యర్థాల నిర్వహణ పై అవగాహన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు అంగన్ వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**అశ్వాపురం ప్రభాతవార్త ఫిబ్రవరి 17:**



అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామంలో ఉన్నటువంటి మానవీయ వృద్ధాశ్రమం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ 72వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పాలు పండ్లు బ్రెడ్ వృద్ధులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లుమల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, కందుల కృష్ణార్జునరావు, సూదిరెడ్డి గోపిరెడ్డి,నక్కనబొయిన పాపారావు, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,మునుకోటి ప్రమీల, సర్పంచులు మంద్రు రామకృష్ణ, ముర్రం సమ్మయ్య,లకావత్ రామారావు, ఉపసర్పంచులు బొలినేని గణేష్,గాడిద మహేష్, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దాల రామకృష్ణ,నాయకులు గొర్రెముచ్చు వెంకటరమణ,శివారపు డాక్టర్ బాబు, కడారి వేణు, మంగళగిరి రామకృష్ణ, మందా హుస్సేన్, మేడుదుల నవీన్, బానోత్ నగేష్,నరేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## నో వర్క్ నో పే ఆదేశాలు జారీ చేయాలి

- మణుగూరు ఏరియా జిఎంకు ఏరియా జేఏసీ నాయకులు వినతి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:ఈ నెల 12న సార్వత్రిక సమ్మె కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి నో వర్క్ నో పే ఆదేశాలు జారీ చేయాలనీ కోరుతూ మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా జిఎం దుర్గం రామ చందర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నాయకులు వై రాంగోపాల్, ఎస్ కుమారస్వామి (ఏఐటియుసి) వత్సవాయి కృష్ణంరాజు (ఐ ఎన్ టి యు సి) యస్ డి నా సర్ పాషా (ఐ ఎఫ్ టి యు)ఎండి ముజఫర్ (సిఐటియు) అంగోత్ మంగీలాల్ (కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్) తదితరులు పాల్గొన్నారు.

## దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు...

- ఘనంగా ఆలయాలలో పూజలు
- 72 కేజీల కేక్ కటింగ్...

ఇల్లందు అర్బన్ , ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :





కేసీఆర్ 72వ. పుట్టినరోజు సందర్భంగా ఇల్లందులో ఉద్యమ సహచరుడు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను బి.ఆర్ఎ.స్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక శివాలయంలో కేసీఆర్ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ వేద పండితులతో అర్చన చేయించి డెబ్బైరెండు కొబ్బరికాయాలు కొట్టారు. తరువాత తెలంగాణాతల్లి చౌరస్తాలో డెబ్బైరెండు కేజిల కేక్ కట్ చేశారు. తదనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పాలు పండ్లు బ్రేడ్ పంచిపెట్టారు. తరువాత మాజీ ఎం ఎల్ ఏ ..బానోత్ హరిప్రియ నాయక్..కార్యాలయంలో కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ..దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ కారణ జన్ములు, తెలంగాణా జాతిపిత వారి త్యాగ ఫలితమే తెలంగాణా అని, వారి నాయకత్వంలో తెలంగాణా సాధనతో పాటు తొమ్మిదిన్నర సంవత్సరాలు తెలంగాణా రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని అభివృద్ధి సమక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు తీయించి, సాగు నీరు తాగు నీరు సమృద్ధిగా అందించారని, కరంటు లోటు రాష్ట్రాన్ని మిగులు రాష్ట్రంగా మార్చారని తెలిపారు. మళ్ళీ ..కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అయన పాలనే రాష్ట్రనికి శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్..డిప్యూటీ జనరల్ సెక్రటరి ఎస్. రంగనాథ్ , పట్టణ అధ్యక్షులు ఎండి. అబ్దుల్ జబ్బార్, ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, ప్రధానకార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు , సిలివేరు సత్యనారాయణ, మండల అధ్యక్షులు శీలం రమేష్ ,కార్యదర్శి కమ్మంపాటి రేణుక , పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి ౖ , లాల్ సింగ్ , టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ , టేకులపల్లి మండల అధ్యక్షులు వరప్రసాద్ , ఉద్యమనాయకులు భావుసింగ్ మరియు వివిధ మండలాల, పట్టణ అన్ని వార్డుల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు..పాల్గొన్నారు.



# ఉత్కంఠకు తెర

- మున్సిపల్ చైర్ పర్సన్‌గా దొడ్డ కిరణ్ మిత్ర
- వైస్ చైర్మన్‌గా పెండేల రాజు
- ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిలర్లు
- ప్రమాణస్వీకారం చేయించిన అధికారులు
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి
- ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:



ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ఎంపిక ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రొసీడింగ్ అధికారి, కొత్తగూడెం ఆర్డిఓ మధు కౌన్సిలర్లచే ముందుగా ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ గా 2వ వార్డు కౌన్సిలర్, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్ భార్య దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ గా 17వ వార్డు కౌన్సిలర్ పెండేల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ 24 వార్డులకు గాను 19 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఇరువురు స్వతంత్రులు, ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు గెలిచారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన ఇరువురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ఇల్లందు మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్ల బలం 21 చేరింది. మున్సిపల్ చైర్ పర్సన్ గా దొడ్డ కిరణ్ మిత్ర ను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అదేవిదంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎవరు ఊహించని 17వ వార్డు కౌన్సిలర్ పెండేల రాజు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండేల రాజు లు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి ఇల్లందు మున్సిపాలిటీని అగ్రభాగాన నిలుపుతామని స్పష్టం చేశారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే డ్రైనేజీ, మంచినీళ్లు, వీధిలైట్ల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండేల రాజు, నూతన కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

టేకులపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :



టేకులపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన టేకులపల్లి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు స్కూల్ పిల్లలకు స్వీటు పళ్ళు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్, దల్ సింగ్ నాయక్, లాలూ నాయక్, గోలియా తండా సర్పంచ్ నాకా, తేజావత్ రవి నాయక్, సర్పంచ్ నరేష్, రామా నాయక్, మాజీ సర్పంచ్ ఫుల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## డిప్యూటీ మేయర్‌కు ఘన సన్మానం

- ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన జేవీఎస్ చౌదరి

కొత్తగూడెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా కాంగ్రెస్ పార్టీ తరఫున సిరిపురపు లలిత కుమారి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జేవీఎస్ విద్యాసంస్థల అధినేత జేవీఎస్ చౌదరి నివాసంలో మంగళవారం డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సిరిపురపు లలితా కుమారికి ఘన సన్మానం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు కలిసి ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన లలితా కుమారికి అందరూ అభినందనలు తెలుపుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షి ంచారు. లలితా కుమారి మాట్లాడుతూ... ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అనంతరం జెవిఎస్ మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డిలా ఆశీస్సులతో డిప్యూటీ మేయర్ పదవి దక్కడం సంతోషంగా ఉందని, పార్టీలో పని చేసే వారికి కచ్చితంగా మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేలా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు.

## గ్రంథాలయం ఆధ్వర్యంలో పుస్తక ప్రియుల పాదయాత్ర విజయవంతం

- జెండా ఊపి ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ వీరబాబు

టేకులపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

టేకులపల్లి గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో పుస్తక పఠనం పై ఆసక్తి పెంపొందించుటకై పుస్తక ప్రియుల పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు పాల్గొని జెండా ఊపి పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు సందర్భంగా మాట్లాడుతూ... మండలంలోని ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని మండలాధికారులు మేధావులు ప్రతి ఒక్కరు గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి గ్రంథాలయ శాఖ పాలకుడు నాగన్న గ్రావిటీ స్కూల్ బ్రహ్మచారి హై స్కూల్ హెచ్‌ఎం మోహన్ రావు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ బసవమ్మ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# వార్త ఎఫెక్ట్..

**ధాన్యం కొనుగోళ్లలో ఐకెపి అక్రమాలపై.. కదిలిన అధికారులు...**

**ట్రక్కు షీట్స్ గోల్మాల్..**

**అంతా వాస్తవమేనని తేల్చిన అధికారులు...**

**ఎవరి డబ్బులు వారికే ఇప్పించేలా చెర్యలు..**

**.హార్షం వ్యక్తం చేసిన రైతులు...**

*కొణిజర్ల ఫిబ్రవరి 17 (ప్రభాత వార్త) :*

మండలంలో ధాన్యం కొనుగోళ్లలో, రైతులకు ఇచ్చే ట్రక్కు షీట్స్ గోల్మాల్ వ్యవహారంపై ఐకెపి అధికారులు చేసిన అక్రమాలను వెలుగులోకి తెచ్చిన వార్త పత్రిక వరుస కథనాలతో బట్ట బయలు చేసిన అవినీతిపై.. ఎట్టకేలకు ఉన్నతాధికారులు స్పందించి మంగళవారం నాడు ఆయా గ్రామాల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల వెళ్లి క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి, రికార్డులు తనిఖీ చేసి, ప్రాథమికంగా అవినీతి జరిగిందని వాస్తవాన్ని నిర్ధారించడం జరిగిందని స్థానిక మండలం ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు రైతులతో తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం ను వార్త విలేకరి వివరణ కోరగా..వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో కొందరు ఐకెపి అధికారులు అక్రమాలకు పాల్పడ్డది, వాస్తవమేనని, రైతులకు ఇవ్వవలసిన ట్రక్కు షీట్స్ ఇవ్వకుండా, కొన్ని ఐకెపి సెంటర్లలో ఐకెపి సిబ్బంది తమవద్దే ఉంచుకుని, కాంట్రాక్టర్ వద్ద మార్చుకుని డబ్బులు తెచ్చుకున్నట్లు రైతులతో మాట్లాడి ప్రాథమిక వాస్తవ నిర్ధారణ తేల్చి.. రెండు రోజుల్లో రైతుల ట్రక్కు షీట్స్ కి సంబంధించిన డబ్బులు ఎవరివి వారికే ఇవ్వాలని ఐకెపి అధికార సిబ్బందికి ఆదేశించినారని, లేనియెడాలా ఏ వక్క రైతు నుండి ట్రక్కు షీట్స్ గానీ వాటికి సంబంధించిన డబ్బులు గానీ ఇవ్వలేదని ఎవరైనా సమాచారం ఇచ్చినా.. తదుపరి చెర్యలకు బాధ్యుత వహించాల్సి ఉంటుందని హెచ్చరించడం జరిగిందిని, గ్రామ దీపిక (విఓఏ) నుండి ఎవరైనా ట్రక్కు షీట్స్ తీసుకోని యడల వెళ్లి తీసుకోవచ్చని ఎవరికైనా ఇవ్వనట్లైతే సంబంధించిన ఐకెపి ఏపీఎం చరవాణి నెంబర్ 8978604915 కి ఫోన్ చేసి కంప్లైంట్ చేయవచ్చునని తెలిపారు. ఇట్టి ఐకెపి అధికారులు చేసిన అవినీతి వ్యవహారంపై రైతులు, ప్రజలు మాట్లాడుతూ రైతుల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వ సాయం అందించాల్సిన ఐకెపి అధికారులు, సిబ్బందిలో కొందరు అవినీతికి పాల్పడడం, ఆ వ్యవస్థ గౌరవానికే మచ్చ అని, అసహనం వ్యక్తం చేసి, రైతుల సొమ్ము కాజేసిన అవినీతిని వెలికి తీసి వరుస కథనాలు ప్రచురించిన వార్త పత్రిక యాజమాన్యానికి, స్పందించిన ఉన్నతాధికారులకు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి ఐకెపిలో జరిగిన వాస్తవ అవినీతి ఎంత మేర జరిగిందనే పూర్తి వివరాలను అధికారులు తెలుపక పోవడం వెనుక మతలబు ఏంటనేది ప్రజల ప్రశ్న.


ధాన్యం కొనుగోళ్లలో ఐకెపి అధికారుల
అక్రమాలు..?
రైతన్నల పాలిట శాపంగా మారిన ఐకెపి సిబ్బంది..?




## వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

*వైరా టౌన్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్గా నియమితులు కాబడ్డ కట్ల.సంతోష్ ను సన్మానించిన మధు విద్యాలయం పదో తరగతి మిత్రులు.వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా నియమితులు కాబడ్డ కట్ల సంతోష్ ను 2000 సంవత్సరం



మధు విద్యాలయం పదో తరగతి స్నేహితులు ఘనంగా సన్మానించారు. తమ తోటి మిత్రుడు చిన్న వయసులోనే మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా నియమితులు కావడం చాలా సంతోషకరమని, వైరా మున్సిపాలిటీలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుండాలని వారు ఆకాంక్షి ంచారు. మునుముందు మరెన్నో ఉన్నత పదవులు ఆరోధించాలని వారు పేర్కొన్నారు. సన్మానించిన వారిలో పూర్వ స్నేహితులు మూల దుర్గాప్రసాద్, మిట్టపల్లి విజయ్, ఆరుట్ల సనత్ కుమార్, తలపురెడ్డి రాజశేఖర్ రెడ్డి, అనుబోతు రామకృష్ణ, దుద్దుకూరి బాబురావు, ముదిగొండ కృష్ణ, నిమ్మల శ్రీకాంత్, ఎర్రాకుల హనుమంతరావు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి పునరావాస బాధితులు

*కారేపల్లి ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం పునరావాస కుటుంబాలకు ఆదుకునే క్రమంలో మాకు ప్రభుత్వం ఇచ్చిన భూమి విషయంలో న్యాయం చేయాలని గలిగా పాపమ్మ ఎల్లమ్మ అలెన్ జయమ్మలు కోరారు. కారేపల్లి లో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి మండలం కమలాపురం పంచాయతీ పరిధిలో గల 144/7 , 147/8 సర్వే నెంబర్లకు సంబంధించి భూమి యందు 2004వ సంవత్సరంలో మాజీ నక్సలైట్ స్వర్గీయ గలిగ కోటయ్య అలం కృష్ణ లకు నాలుగు ఎకరాల 37 కుంటలు నాలుగెకరాల 38కుంటలు ఇచ్చినట్లు తెలిపారు. ఆ భూమి చదును చేసే క్రమంలో ప్రభుత్వము మూడు బోర్ల ఏర్పాటుతోపాటు సుమారు 5 లక్షల రూపాయలకు పైగా వ్యయం చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురైన గలిగ కోటయ్య మృతి చెందినట్లు భార్య తెలిపారు. ఈ భూమి విషయమై వివాదం నెలకొనగా కమలాపురానికి చెందిన ఇరువురిపై కేసు నమోదు అయినట్లు తెలిపారు. అయితే ఆ భూమికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన ఆధారంగా మా పేరు మీద భూభారతిలో నమోదు చేసి పట్టాదారు పుస్తకం విప్పించాల్సిందిగా బాధిత లు కోరుతున్నారు. ఈ సమావేశంలో కల్తీ రాంప్రసాద్ ఈసం భాస్కర్ ఆలయం కృష్ణ పాపమ్మ ఎల్లమ్మ జయమ్మ పాల్గొన్నారు.



## మూడుసార్లు వార్డు నెంబర్ గా గెలుపొందిన...

**మాదినేని సునీత హ్యాట్రిక్ విజయంతో ఆమెపై ప్రశంసల జల్లు**

*వైరా టౌన్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ తో పాటు, వైరా మేజర్ గ్రామపంచాయితీలో వరుసగా మూడుసార్లు వేర్వేరు వార్డుల్లో పోటీ చేసి ఓ మహిళ కౌన్సిలర్ గా గెలుపొందింది. ఆమె మూడు ఎన్నికల్లో వరుసగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించింది. ఆమె మాదినేని సునీత. వైరా మేజర్ గ్రామపంచాయితీ గా ఉన్నప్పుడు 6వ వార్డులో సునీత గెలుపొందారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ తరపున 2018 మున్సిపాలిటీ ఎన్నికల్లో 5వ వార్డు నుంచి విజయ దంకా మోగించారు. ప్రస్తుతం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆమె 12వార్డు నుంచి మరోసారి కౌన్సిలర్ గా గెలుపొందారు. ఆమె విజయంలో భర్త మాదినేని ప్రసాద్ కీలకపాత్ర పోషించారు. వైరా మున్సిపాలిటీ చరిత్రలో వరుసగా మూడోసారి విజయం సాధించిన మాదినేని సునీతకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.



## సాంబయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్

*కామేపల్లి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన చల్ల సాంబ య్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.మంగళవారం వారి భౌతిక కా యానికి మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకులహనుమంతరా వు,సర్పంచ్ ధరావత్ అనురాధ,జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మ ద్, తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలి యజేశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు, ఒక ఇంటి యజమాని కోల్పోవడం ఇంటి వాళ్లకు తీరని లోటుగా ఉంటుందని, మల్లి బాబు యాదవ్ విచారం వ్యక్తం చేశారు. వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.చల్ల సాంబయ్య మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతూ చివ రి వరకు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నే మరణించారని, వారు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, షేక్ రబ్బానీ పాషా,ధరావత్ లాలు, జక్కం పూడి వెంకటేశ్వర్లు, బండి ఉపేందర్,చల్ల మల్లయ్య,చల్ల నాగేశ్వరరావు, చల్ల పెద్ద మల్లయ్య, బండి నాగేశ్వరరావు, దేరంగు ల తిరపయ్య, రామచంద్రు, మొగిలి శ్రీను, నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నా రు.



## తల్లాడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

*తల్లాడ, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త*

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం తల్లాడలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రింగ్ రోడ్డు సమీపంలో కేకును మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్రెడ్డి, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావులు కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన



సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి. వెంకటలాల్, కర్నాటి లక్ష్మా రెడ్డి, కేతినేని చలపతి రావు, కోడూరి వీరకృష్ణ, బద్దం కోటిరెడ్డి, మారెళ్ళ దేవేందర్, గుండ్ల నాగయ్య పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన డిఆర్డిఓ

*తల్లాడ, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త*

మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డిఆర్డిఓ కొండపల్లి శ్రీరాం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి రోజు ఎంత మంది కూలీలు వస్తున్నారో ఏపిఓ కోటయ్యను అడిగి తెలుసుకున్నారు. కూలీలను పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్ళ సుధారాణి, టెక్నికల్ అసిస్టెంట్ నజీర్, ఉప సర్పంచ్ చెన్నకాయల నర్సింహారావు, సున్నా తిరుమలరావు పాల్గొన్నారు.



## శ్రీ కోట మైసమ్మ ఆలయంలో అభిషేకాలు

*తల్లాడ, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త*



తల్లాడలోని శ్రీ కోట మైసమ్మ ఆలయంలో మాఘ మాసం అమావాస్య సందర్భంగా అభిషేకాలను నిర్వహించారు. అనంతరం మైసమ్మ తల్లిని అలం కరించారు. ఈ కార్యక్రమంలో లగడపాటి నెహ్రూ, భక్తులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపోకే ఒక్క రోజులు 8 లక్షల44 వేలు ఆదాయం..

**- ఆర్టీసీ డిఎం లక్ష్మీనారాయణ...**



**సత్తుపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**
మహాశివరాత్రి సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నీలాద్రి దేవాలయానికి26 బస్సులు నడపగా 8,44,428 రూపాయలు ఆదాయం వచ్చినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల .లక్షీ ్మనారాయణ తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా 15వ తేదీ ఉదయం నాలుగు గంటల నుండి 16వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం నడిపినట్లు ఆయన వివరించారు. తద్వారా ఈ పీకే 92.66, ఓ ఆర్ 142 వచ్చినట్లు ఆయన తెలిపారు. 9113 కిలోమీటర్లు ఆపరేట్ చేసినట్లు ఆయన వివరించారు. గత సంవత్సరం తో పోలిస్తే 26000 అదనంగా ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మొత్తం ప్రయాణికులు 23,422 మంది ప్రయాణించగా వారిలో 14127 మంది మహాలక్ష్మి స్కీం ద్వారా ప్రయాణించిన మహిళలు ఉన్నట్లు ఆయన డిఎం లక్ష్మీనారాయణ తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే 500 మంది ప్రయాణికులు అదనంగా తమ బస్సులలో ప్రయాణించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఆర్టీసీ బస్సులను ఆదరించిన ప్రయాణికులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ సిలువేరు సాహితి పాల్గొన్నారు.




# అక్రమలకు గుర్తైన "వెనుక కుంట" చెరువు...

**- దొంగ పట్టాలతో ఆంధ్రవాసులు స్వాధీనం..**

**- ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత...**



**సత్తుపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**
తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన దాదాపు 20 ఎకరాలపైగా భూమిని సరిహద్దునున్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు దొంగ పట్టాలు సృష్టించి సాగు చేసుకుంటున్నారని వారి చెర నుంచి భూమిని విడిపించాలని తెలంగాణ ప్రాంతానికి చెందిన రైతులు ఎమ్మెల్యేకు, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ గ్రామపంచాయతీలో ఉన్న ఒక్కగానొక్క ఈ వెనుకకుంట చెరువు పూర్వీకులు నిర్మాణం చేసుకొని దీని ద్వారా ఆయకట్టు సాగు చేసుకుంటున్నారని ఇట్టి చెరువు 35 ఎకరాలు విస్తీర్ణంలో ఉండగా దాదాపు 20 ఎకరాలు పైగా సరిహద్దు ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు దొంగ పట్టాలు సృష్టించి సాగు చేసుకుంటున్నారని తద్వారా ఆయ కట్టు రైతులకు నీరు అందక ఇబ్బంది పడుతున్నారని ఇట్టి దొంగ పట్టాలను రద్దు చేయించి పూర్వీకులు నిర్మించిన ఈ చెరువును తెలంగాణ ప్రాంత రైతాంగానికి స్వాధీనం చేయాలని మండల పరిధిలోని బేతుపల్లి రెవిన్యూ, పరిధిలోని పాకల గూడెం పంచాయతీ సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ప్రముఖులు గుమ్మల్ల అప్పారావు ఆధ్వర్యంలో పలువురు రైతులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, సత్తుపల్లి తాసిల్దార్ కు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందించారు. సత్యనారాయణపురం గ్రామంలోని సర్వే నెంబరు 133 లో వెనుకకుంట విస్తీర్ణం దాదాపు 35 ఎకరాలు లో పూర్వీకులు నిర్మించారని ఇట్టి చెరువు లోతట్టు దాదాపు 20 ఎకరాలు విస్తీర్ణాన్ని ఆంధ్ర ప్రాంతానికి చెందిన చింతంపల్లి వాసులు కన్నేసి నాటి రెవెన్యూ వారికి ముడుపులు చెల్లించి దొంగ పట్టాలు చేజిక్కించుకొని భూమిని అనుభవిస్తున్నారని ఇట్టి చెరువును సమగ్రంగా సర్వే చేసి పూర్వీకులు గతంలో భూపట్టాలు పొంది ఉన్నారని అట్టి రైతులకు న్యాయం చేయాలని ఆ ప్రాంత రైతులు ఎమ్మెల్యేని రెవెన్యూ అధికారులను కోరుతున్నారు.

**- ఎమ్మార్వో వివరణ...**

బేతపల్లి రెవిన్యూ పాకల గూడెం పంచాయతీలోని 133 సర్వే నెంబర్లు వెనకకుంట ఆక్రమణపై తాసిల్దార్ కుందూరు లక్షి ్మ నీ ప్రభాతవార్త మంగళవారం వివరణ అడగ్గా తాను పరిశీలన చేస్తానని వివరించారు.

# పదవులు శాశ్వతం కాదు ప్రజల్లో విశ్వాసం పొందాలి...

**- మున్సిపల్ పాలకవర్గానికి మంత్రి తుమ్మల హితవు..**

**సత్తుపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**



సత్తుపల్లి ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతానికి మంచి పేరు ఉందని ప్రజలకు కావలసిన మౌలిక వసతులు పాలకవర్గం కల్పించి ఆ పేరు నిలబెట్టాలని నూతనంగా ఏర్పడిన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా బేగం కమల్ భాష, బొంతు సుమలత వేణు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు హితవు పలికారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గ సభ్యుల తో మంత్రి స్వగ్రామమైన గడుగుల పల్లి గ్రామంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు నూతన పాలకవర్గ సభ్యులందరినీ అభినందించి సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి సహృద్భావ వాతావరణంలో ఉన్న సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది ప్రజల విశ్వాసాన్ని పొందాలని నూతన పాలకవర్గ సభ్యులకు మంత్రి తుమ్మల సూచించారు. ఇందిరమ్మ పాలనలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సక్రమంగా అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, పదవులు శాశ్వతం కాదు చేసే పనులు శాశ్వతం అని ప్రతి ఒక్కరు గుర్తించాలని మంత్రి తుమ్మల వారిని కోరారు. ఎన్నికల సమయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ జిల్లా ఇన్చార్జి బాధ్యతలు చూసుకున్నప్పటికీ మా విజయం కోసం ప్రచారానికి వచ్చి నందుకు ఈ సందర్భంగా నూతన పాలకవర్గం మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, నాగళ్ళ ప్రసాదు, నూతనంగా ఎన్నికైన పాలకవర్గ కౌన్సిలర్ సభ్యులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవాలకు చైర్పర్సన్‌ను ఆహ్వానించిన కమిటీ...

**సత్తుపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**
సత్తుపల్లి లోని ద్వారకాపురి ఏడో లైన్ లో వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుండి 26వ తేదీ గురువారం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఎండి రెహానా బేగంని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం కలిసి స్వామివారి శేష వస్త్రము పుష్ప మాలతో చిరు సత్కారం చేసి కరపత్రం ఇచ్చి ఆహ్వానించడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ద్రోణంరాజు



మల్లికార్జున శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ ఉదయ్ కుమార్ ఆచార్యులు గాదె నాగు, రాగాల రమేష్ రెడ్డి పాల్గొన్నారు .

# సత్తుపల్లిలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు....

**సత్తుపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**
భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ నేతలు హాజరైఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మాజీజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ కూసం పూడి మహేష్, ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రత్యేక పాత్ర పోషించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని కెసిఆర్ జిందాబాద్ అంటూ బిఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరు అంకం రాజు, వల్లభనేని పవన్, కౌన్సిలర్లు కొత్తూరు తులసి, రాధికా బాబి, బెల్లంకొండ రాము, మిర్జా, లతా తదితరులతోపాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు .



# కల్లూరులో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- సండ్ర నాయకత్వంలో కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచి, రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**కల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ఉద్యమ యోధుడు, రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ (కల్వకుంట్ల చంద్రశేఖర రావు) జన్మదిన వేడుకలు మంగళవారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో, బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, ప్రభుత్వ వైద్యశాలలో పాలు పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు , జరిగిన అభివృద్ధి దేశానికే దిక్సూచిగా నిలిచాయాని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఉన్న విధానాలకు ప్రజలు వ్యత్యాసం ఇప్పటికే గ్రహించారని, రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వం లో ప్రభుత్వ ఏర్పాటు తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య



సారధ్యంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ గా నిలిచేయని అన్నారు. నిన్న మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సైనికులు శక్తి వంచన లేకుండా కృషి చేశారని అభినందించారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఎవ్వరు కృంగిపోవద్దని అన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలనాటికి పార్టీ కేడర్ మరింత శక్తిని కూడగట్టుకుని ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టా అజయ్ కుమార్ , డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, కాటంనేని వెంకటేశ్వరరావు, కల్లూరు నూతన మున్సిపాలిటీ కి నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ కౌన్సిలర్లు, పట్టణ, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని జై కెసిఆర్, జై కెటిఆర్, జై సండ్ర నినాదాలు చేస్తూ నినదించారు.

# తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, జాతిపిత కేసీఆర్

### మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*

తెలంగాణ స్వరాష్ట్రం సాధన కోసం నిబద్ధతతో ఉద్యమించిన ఉద్యమ నేత, స్వాప్నికుడు, ప్రజల హృదయాలను గెలుచుకున్న తెలంగాణ జాతిపిత కేసిఆర్ అని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఘనంగా కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాత, బంగారు తెలంగాణ నిర్మాత, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలు మంగళవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బర్త్ డే కేక్ ను ఆయన కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, బిఆర్ఎస్ శ్రేణులకు ఆయన పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ వస్తుందో రాదో అన్న మీమాంసలో ఉన్న సమయంలో తెలంగాణ ప్రజలకు భరోసాగా నిలిచి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత కెసిఆర్ దేనని ఆయన చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని అధికారంలో ఉన్నప్పుడు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి కేసీఆర్ పేద ప్రజలకు చేరువయ్యారని ఆయన చెప్పారు. క్రమశిక్షణ కలిగిన బిఆర్ఎస్ కార్యకర్తలుగా తాము ఎల్లప్పుడూ కేసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి ఎన్నబోయిన శీను, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు నాగుబండి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, ఎండి వాజిద్, గోలుసు రవి, శీలం దుర్గాప్రసాద్, అనగాని నరసింహారావు, షేక్ హుస్సేన్, కాసాని నాగేశ్వరరావు, కుండా శ్రీనివాసరావు, కోటి శ్రీనివాసరావు, భూక్య సుధాకర్, యలమంద, డేగల మమత, మాదాసు ఆదాం, పగిడికత్తుల శ్రీకాంత్, కాసాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# పాలేరు డివిజన్ లో 13.74 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

### యాప్ బుకింగ్ తో రైతులకు ఇబ్బందులు తొలిగాయి

### కూసుమంచి ఏ డి ఏ యం.సతీష్ వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*

పాలేరు డివిజన్ లో 13.74 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కూసుమంచి ఏడిఏ యం.సతీష్ వెల్లడించారు. యూరియా పంపిణీలో ప్రభుత్వం చేపట్టిన యాప్ బుకింగ్ తో రైతులకు ఇబ్బందులు తొలిగాయని ఆయన చెప్పారు. మంగళవారం నాచేపల్లి, బోదులబండ, రాజేశ్వరపురం, మోటాపురం గ్రామాలలోని వ్యవసాయ ప్రాథమిక సహాకార పరపతి సంఘాలు, ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. యూరియా స్టాక్ ను తనీఖీ చేశారు. స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడారు. యాప్ బుకింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడిఏ యం.సతీష్ విలేకరులతో మాట్లాడుతూ పాలేరు డివిజన్ లో 68 వేల ఎకరాల వరి, 18 వేల ఎకరాలు మొక్కజొన్న సాగులో ఉన్నట్లు చెప్పారు. ఈ రబీ సీజన్ లో రైతులకు 14,685 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటి వరకు 13.74 వేల మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. యూరియా పంపిణీ నిరంతరం ప్రక్రియ అన్నారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. మరో 1600 మెట్రిక్ టన్నుల యూరియా డివిజన్ వస్తే ఈ సీజన్ కు సరిపోతుందని అన్నారు. ప్రతీ సొసైటీ కి 440 బ్యాగులు అందిస్తున్నట్లు తెలిపారు. యాప్ బుకింగ్ లో ఇబ్బందులు లేకుండా ఏఈవో లు క్లస్టర్ వద్ద సిద్దంగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా దుకాణాల వద్ద వాలంటీర్ల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూరియా కోసం దుకాణాల వద్ద క్యూలో నిలబడకుండా ఇంటి వద్దనే ఉండి ఫోన్లో బుక్ చేసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవోలు, సొసైటీ సీఈవోలు, ఎరువుల దుకాణాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఆత్మీయ అనుబంధం.

**బచ్చోడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యువత రక్తదానం.!**

**రక్తదానం చేసి కెసిఆర్ పై అభిమానాన్ని చాటుకున్న అభిమానులు..•**

*తిరుమలాయపాలెం,ఫిబ్రవరి 17(ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అబ్బురపడేలా అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించి ఎందరో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రైతులకు నీటి కష్టాలు లేకుండా చేసి తెలంగాణలో సిరుల పంటలు పండుతున్నాయి అంటే కేసీఆర్ వల్లనే అని రాష్ట్ర రైతులు ప్రజలు ఇప్పటికి వారి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు తెలంగాణ రాష్ట్ర ఆరాధ్య దైవంగా భావించే కెసిఆర్ జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో బచ్చోడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారు 28 మంది రక్తదానం చేశారు. రక్తదానాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అందించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని వారి ఆకర్షించారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి భావితరాలకు అందించాలని వారు కోరారు. రక్తదానాన్ని అందించినవారు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, గ్రామ అధ్యక్షులు జక్కుల యాదగిరి, సీనియర్ నాయకులు అనపర్తి కొండలు, వార్డు నెంబర్ గుజ్జ రామకృష్ణ, సందు రాజు, రాజారం గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి ధరావత్ శంకర్, మాజీ సర్పంచ్ మంచనాయక్ శ్రీకాంత్, లింగయ్య, అంగరేకులు రమణ, లింగరాజు, ఉదయ్, సుధీర్, గంధం నాగరాజు, రాజారాం వెంకట్ రెడ్డి, గూగులోత్ రవి,జూపెడ సందీప్, తదితరులు అందించారు.



# శివాలయం హుండీ ఆదాయం లెక్కింపు..

### గత ఏడాదితో పోలిస్తే రూ.1.44 లక్షలు అధికం

*కూసుమంచి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండల కేంద్రంలోని శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని మంగళవారం ఆలయ అధికారులు లెక్కించారు. ఆలయ ఈఓ శ్రీకాంత్, చైర్మన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో హుండీ, అర్చనలు, కళ్యాణ కట్నం, దుకాణాల బహిరంగ వేలం, షాపుల అద్దెలు, భక్తుల విరాళాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని అధికారుల సమక్షంలో లెక్కించారు. బహిరంగ వేలంపాటల ద్వారా వచ్చిన ఆదాయం రూ.2లక్షల 77వేలు, షాపుల ద్వారా రూ 68,900, అర్చన, ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 3,15,455లు, హుండీల ద్వారా రూ. 4,29,129లు, కళ్యాణ కట్నాల ద్వారా 27300లు, విరాళాల ద్వారా



256950 లు మొత్తం రూ.13 లక్షల 74 వేల 735 ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. గత ఏడాది మహాశివరాత్రి ఆదాయంతో పోలిస్తే ఈసారి రూ.1 లక్ష 44 వేల మేర అధికంగా వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు దేవస్థానంలో అధికారుల సమక్షంలో పూర్తి ఆదాయం, ఖర్చుల వివరాలను వెల్లడిస్తామని ఆలయ అధికారులు తెలిపారు.




# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశే ఖర్ వెల్లడించారు. మంగళవారం ఆరెగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు వేస్ట్ టూ హెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ను నిర్వహించారు. పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు వ్యర్థాలతో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు.



ప్లాస్టిక్ డబ్బాలను అనేక డేకరేట్ వస్తువులను ఆలంకరణ వస్తువులుగా డస్ట్ బిన్ లుగా, పెన్ స్టాండ్ లుగా తయారు చేసి ప్రదర్శించారు. గాజు సీసాలను తిరిగి అలంకరణ వస్తువులుగా ప్రదర్శించారు. పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించి ప్రజలకు ఉపయోగపడే విధంగా పరికరాలుగా తయారు చేసి అందర్నీ అబ్బురపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను ఎలా తిరిగి ఉపయోగించవచ్చునో విద్యార్థులు చేసి చూపించారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తయారు చేయటంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, ఎన్సీసీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవేశ్వరావు, వెంకన్న, నాగుల్మీరా, తారా బేగం అన్నమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్ 28, 30 ,32 వార్డుల కౌన్సిలర్లకు ఘన సన్మానం

*ఖమ్మం రూరల్, ప్రభాత వార్త :*

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో గల శ్రీరామసాయ బృందావన్ కాలనీలో 28, 30, 32 డివిజన్ల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు ,దండి శ్రీజ, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ని కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. అలాగే దండి సురేష్ దంపతులను పూలమాలలు వేసి, సెలవులతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ... అధికారం ఉన్న లేకున్నప్పటికీ ఈ ప్రాంతాన్ని సిపిఐ పార్టీ అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలో ప్రజల వాయిస్ను వినిపించే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. మున్ముందు కూడా డివిజన్లో అభివృద్ధి తో పాటు ప్రజల తలలో నాలుకగా సిపిఐ పార్టీ కౌన్సిలర్లు నిరంతర శ్రామికులుగా సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపాలిటీ నాయకులు టీవీ రెడ్డి, అయ్యగారు, గుడివాడ శ్రీను, సాయి, వెంకట్ రెడ్డి, అంజయ్యా, నాగమణి మేడం, సారధి , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులే కీలకం

## సర్పంచులకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం ప్రారంభం...

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

గ్రామాల సమగ్రాభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎస్ఎం ఓల్డ్ క్యాంపస్)లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు విడతల వారీగా శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెండవ విడత శిక్షణ కార్యక్రమం 17 నుండి 21వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. రెండవ విడతలో భాగంగా అశ్వారావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన 233 మంది నూతన సర్పంచులు శిక్షణలో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలు, బాధ్యతలు, కర్తవ్యాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందుతున్న అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించి తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని సర్పంచులు నిరంతరం పర్యవేక్షించి చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ లేదో పరిశీలించాలని సూచించారు. అక్షరాస్యత పెంపు, విద్యాభి వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జిల్లాలో ఉన్న పర్యాటక అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామాల ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇల్లందు పూబెల్లి, రోళ్ళపాడు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి ప్రాంతాల్లోని కారుకొండ, జూలూరుపాడు ప్రాంతంలోని వ్యవసాయ విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందే అవకాశముందని తెలిపారు. సర్పంచులు పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా గ్రామంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామస్తులకు అదనపు ఆదాయ వనరులు సృష్టించవచ్చని, పశుసంపద అభివృద్ధి, మేత సంపద పెంపుతో ప్రభుత్వ సబ్సిడీలుగ్రామాల్లో పొందే అవకాశముందని వివరించారు. 18 నుండి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి యువతను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సర్పంచులను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సర్పంచులకు శిక్షణ కిట్లను అందజేశారు. గ్రామ పాలనకు అవసరమైన మార్గదర్శక పుస్తకాలు, చట్టపరమైన సూచనలు, అభివృద్ధి పథకాల సమాచార పత్రాలు తదితర అంశాలు కిట్లలో అందజేయబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పువ్వాడ అజయ్ కుమార్ నాయకత్వంలో మంగళవారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. అజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం ఖమ్మం లోని పువ్వాడ క్యాంపు కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేశారు. ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి ,సీనియర్ నాయకులు ఆర్ జే సి కృష్ణ లు హాజరై కేసీఆర్ జన్మదిన కేకును కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు, పార్టీ కార్యకర్తలకు పంచారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్ రావు పువ్వాడ అజయ్ కుమార్ గల్ వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, 6 వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, 4 వ డివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి, 23వ డివిజన్ కార్పొరేటర్ మక్బుల్ ,బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్ నాయక్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్, రఘునాథపాలెం మండల నాయకులు పిన్ని కోటేశ్వరరావు, మెంటం రామారావు, నగర యువజన విభాగం త్రీ టౌన్ అధ్యక్షులు మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి సకిన, మహిళా విభాగం నాయకురాలు కొల్లు పద్మ, బీసీ సెల్ నాయకులు వీరేంద్ర గౌడ్, యువజన విభాగం నాయకులు కొమ్ము విజేత, తదితరులు పాల్గొన్నారు.

# కదంతొక్కిన "యువత"

## భద్రాచలం చర్ల ప్రధాన రహదారి నిర్మించాలంటూ ములకపాడు వద్ద ధర్నా

## జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి హామీ ఇచ్చిన మండల అధికారులు

## ఐదు గంటలపాటు ప్రధాన రహదారిపై స్తంభించిన వాహనాలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

భద్రాచలం చర్ల ప్రధాన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదంలో అనేకమంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి ఎందరో ఆసుపత్రి పాలవుతున్నారు ఇన్ని ఘోరాలు జరుగుతున్నా ప్రభుత్వంలో అధికారుల్లో ప్రజాప్రతినిధుల్లో చలనం లేకపోవడం రహదారికి మరమ్మత్తులు చేపట్టకపోవడం పట్ల దుమ్ముగూడెం యువతలో ఆగ్రహావేశాలు వెల్లువిరిశాయి దీంతో దుమ్ముగూడెం మండలంలో ములకపాడు గ్రామం వద్ద ప్రధాన రహదారిపై మంగళవారం భారీ ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు అఖిలపక్ష నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు పలికారు సుమారు ఐదు గంటల పాటు ఈ ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి ఇసుకలారీలను నిలుపుదల చేయాలని ధ్వంసమైన రహదారిని పునర్ నిర్మించాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని నినాదాలతో హోరెత్తించారు దీంతో కదలిన యంత్రాంగం దుమ్ముగూడెం మండల తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్యలు ధర్నా వద్దకు వచ్చి యువతకు అఖిలపక్ష నాయకులకు నచ్చ చెప్పారు తక్షణమే జిల్లాకలెక్టర్ స్పందించి స్పష్టమైన హామీ ఇవ్వాలని అప్పటి వరకు ధర్నాను విరమించేది లేదని బయటాయించారు దీంతో తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్ తో ఫోన్లో ధర్నా విషయాన్ని చెప్పారు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఫోన్లో చెప్పిన విషయాలను ధర్నా చేస్తున్న ప్రజలకు ఆయన తెలిపారు పది రోజుల్లో దుమ్ముగూడెం మండలంలోని ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేపడతామని నూతనంగా రహదారి మంజూరు అయిందని జిల్లా కలెక్టర్ తెలిపినట్లు తహసిల్దార్ ప్రజలకు తెలిపారు అలాగే ఇసుక లారీలను కూడా రాత్రి సమయంలోనే వెళ్లేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపడతామని ధర్నా చేస్తున్న ప్రజలకు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుతో ఫోన్లో సంప్రదించారు ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులతో మాట్లాడించారు రహదారి మరమ్మత్తులకు చర్యలు చేపడతామని స్థానిక ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు పది రోజుల్లో మరమ్మతులు చేపట్టకపోతే మరల భారీగా ధర్నా కార్యక్రమం చేపడతామని అధికారుల దృష్టికి అఖిలపక్ష నాయకులు తీసుకువెళ్లారు అధికారులు ఇచ్చిన హామీతో ధర్నాను విరమింపచేశారు మంగళవారం జరిగిన ధర్నా కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది యువత ఇచ్చిన పిలుపుకు మండలంలోని నలుమూలల నుండి అనేకమంది ప్రజలు యువకులు ధర్నాలో పాల్గొన్నారు ఇది అందరి సమస్య అని ఏ ఒక్కరిదో కాదు అని రహదారి మరమ్మతులు చేపట్టే వరకు ఈ విషయాన్ని వదిలే ప్రసక్తే లేదని అధికారుల దృష్టికి వారు తీసుకువెళ్లారుధర్నాకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు దుమ్ముగూడెం మండలంలో ప్రధాన సమస్యగా మారిన భద్రాచలం చర్ల ప్రధాన రహదారి పునర్నిర్మించాలంటూ దుమ్ముగూడెం యువత ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ధర్నాలో పాల్గొన్న మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలకు యువతకు వారు కృతజ్ఞతలు తెలిపారు ఇదే స్ఫూర్తితో నూతన రహదారి నిర్మించేంతవరకు పోరాటం కొనసాగించాలని ప్రజలకు యువత పిలుపునిచ్చింది

## రైతుల పాలిట ఆపద్బాంధవుడు కేసీఆర్
## బి ఆర్ఎస్ నేత రావూరి

**కారేపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

రైతుల ప్రయోజనాలను ఆశించి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల ఆపద్బాంధవుడని బి ఆర్ఎస్ నేత రావూరి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను సింగరేణి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ సెంటర్లో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతపురం రావూరి , పార్టీ నేతలు మాట్లాడుతూరైతన్నలకు ఏ బాధ కష్టం లేకుండా మేమున్నామంటూ తెలంగాణ సర్కార్ భరోసా కల్పిస్తుందన్నారు. రైతు బీమా ద్వారా రైతు కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు రైతులకు ఏ కష్టం లేకుండా సమస్యల పరిష్కారం కోసమే రైతు వేదికలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఏ సీజన్లో ఏ పంటలు వేయాలో ఏ పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు వస్తా అధికారుల ద్వారా రైతులకు వివరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నతుడుగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసిలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ వైస్ చైర్మన్, సర్పంచ్ ధరావత్ మంగీలాల్, నాయకులు బానోతు కుమార్, పిల్లి వెంకటేశ్వర్లు, డొంకన రవీందర్, తాత వెంకటేశ్వర్లు, భానోత్ రాందాస్, సోమందుల నాగరాజు, జిమ్మిలాల్, పెద్ద బోయిన సురేష్, వీర్య నాయక్, హచ్చు నాయక్, నాగేశ్వరరావు, తాత ఉపేందర్, శంకర్, ఖలీల్ ఉల్లాఖాన్, రాము నాయక్, మాలోతు ప్రసాద్, పేర్ని వెంకటేశ్వర్లు, ధరావత్ రాజు, చింతల కృష్ణ, చింతల సంపత్ కుమార్, భగవాన్ లాల్, పోతు రాములు, దుండి సైదులు, హారు నాయక్, మంగ్యా నాయక్, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బ తండా పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**కారేపల్లి ఫిబ్రవరి 17ప్రభాతవార్త**

పంచాయతీ అభి వృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామని దుబ్బ తండ పంచాయతీ గ్రామ సర్పంచ్ ఆంగోత్ మత్రు నాయక్ అన్నారు. దుబ్బ తండా గ్రామపంచాయతీ



సర్పంచ్ ఆంగోత్ మత్రు ఉపసర్పంచ్ భూక్యా బాబిఆధ్వర్యంలో దుబ్బతండా, మేకల తండా గ్రామాల్లో శానిటేషన్ పనులు ముమ్మరంగా చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి రహదారులను శుభ్రపరచడం, చెత్తను తొలగించడం, కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పంచాయితీ శివారు పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.

## వైరాలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**వైరా టౌన్ ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కె సి ఆర్) జన్మదిన వేడుకలు వైరా నియోజకవర్గ కేంద్రంలో పండుగ వాతావరణంలో జరిగాయి. మండల



అధ్యక్షుడు పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, అప్పం సురేష్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, కేసీఆర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం అని పదేళ్ల ఆయన పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం వంటి కార్యక్రమాలు ప్రజలు చూశారని అదే ప్రభుత్వాన్ని మరల ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,. జిల్లా సీనియర్ నాయకులు కట్ట కృష్ణార్జున రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, దేశం గర్వించేలా తీర్చిదిద్దిన ధీశాలి కేసీఆర్. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేడు ప్రతి ఇంటికీ చేరాయి. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాం" అని అన్నారు. పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూలు వేగవంతం చేయాలి

### నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి
### ఎం పి ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్

**కారేపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

పంచాయితీలలో పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలో వేగవంతంగా చేపట్టాలని నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ సూచించారు. మండల పరిధిలోనే పలు పంచాయతీలలో మంగళవారం ఎంపీవో పర్యటించారు. ఈ సందర్భంగా అప్పాయి గూడెం గ్రామపంచాయతీలో పంచాయతీకి సంబంధించిన



రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను వసూళ్లలో వేగవంతం పెంచి జిల్లాలోనే నూటికి నూరు శాతం వసూళ్లలో మొదటి స్థానంలో సింగరేణి మండలం ఉండేలా కృషి చేయాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లలో నిరక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామపంచాయతీలలో గల డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. అప్పాయిగూడెం గ్రామంలో నిర్మాణం జరుగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయ పనులను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో ఫోన్లో సంప్రదించి తెలిపారు. క్యూరింగ్ చేయాలని, భవనిర్మాణ పనులు పట్టిష్టంగా చేపట్టాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఆయా పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నారు.

## మతసామరస్యాన్ని చాటిన వేల్పుల దంపతులు.

**వైరా రూరల్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన వేల్పుల మురళి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారుఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వేల్పుల మురళి తన సొంత గ్రామంలో, తన సొంతడబ్బులతో మసీదుకు



మైక్ వితరణగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ చేతులమీదుగా వేల్పుల మురళి వల్లాపురం మసీదుకు మైకు సీటును బహుకరణగా అందజేశారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణమాట్లాడుతూ, ఇప్పటికే గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల మురళి మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులకు మసీదుకు మైకు అందించడం నిజంగా అభినందించదగ్గ విషయమని ఆయన వేల్పుల మురళిని ప్రత్యేకంగా అభినందించారు. మతసామరస్యానికి మనం అందరం ప్రత్యేకంగా నిలవాలని హిందూ ముస్లింలు భాయి భాయిగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, డాక్టర్ కాప మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కాళ్లగూడెంలో రక్తదాన శిబిరం విజయవంతం

### శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు
### భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ
### కోలాహలంగా బిఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మె ఆవిష్కరణ

**కామేపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ము ఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భం గా ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్ సారధ్యం లో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తల సేమియా పిల్లల కొరకు మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవం తం అయింది. శిబిరాన్ని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ప్రారంభించారు. భారీకే కట్ చేసి స్వీట్లు, పులిహోర పంపిణీ చేశారు. నూతనంగా నిర్మించిన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు శెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాట్లాడారు. మళ్లీ మాజీ సీఎం కేసీఆర్ సీఎం కావడం తథ్య మన్నారు. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వ మే అన్నారు. పార్టీ బలోపేతంకొరకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ఎండగట్టాలని కోరారు. కెసిఆర్ హాయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు చాటి చెప్పాలని కోరారు. శెట్టి శ్రీనివాస్, పార్టీ గ్రామ శాఖ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం, కేసీఆర్ బర్త్ డే వేడుక లను ఘనంగా నిర్వహించడం, పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతనంగా పార్టీ జెండా దిమ్మెను ఏర్పాటు చేసి ఆవిష్కరిం చుకోవడం ఆనందదాయకమన్నారు. వారి కృషి, పట్టుదలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్య క్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపా ధ్యక్షులు సామా మోహన్ రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, మాజీ సొసైటీ అధ్యక్షు లు తీర్థాల చిదంబర రావు, జిల్లా నాయ కులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, కాట్రాల రాంబాబు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి సంతోష్ రావు, మండల యువత మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంగడాల నరేష్, నాయకులు ముత్యం రామకృష్ణ, కంప సాటి సురేష్, ఉపేందర్, రాము, రమేష్, కృష్ణ, చిప్పల పల్లి శ్రీనివాసరావు, ఆధూరి ప్రసాద్, సర్పంచ్ లు జె.లూసి, డి.నాగమణి, సాజి తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రం సుభిక్షం కావాలంటే తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి

**ఏన్కూరులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72 వ జన్మదిన వేడుకలు.**

**తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథములో నడిపించిన నాయకుడు కేసీఆర్**

**.వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానోతు మంజుల మదన్ లాల్..లకావత్తు గిరిబాబు.**

*ఏన్కూరు,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రం సుభిక్షం కావాలంటే మళ్లీ తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కే సీఆర్ రావాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానోతు మంజుల మదన్ లాల్..లకావత్తు గిరిబాబు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులో ప్రధాన సెంటర్ నందు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు..మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు..దిశ కమిటీ జిల్లా మాజీ సభ్యులు బాదావత్తు బాలాజీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానోతు మంజుల మదన్ లాల్..లకావత్తు గిరిబాబు పాలుగొన్నారు.ముందుగా కేక్ కట్ చేసి పంపిణీ చేసి మండల ప్రజల తరుపున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు వారు తెలిపారు.ఈ సంద ర్భంగా బానోతు మంజుల మదన్ లాల్..గిరిబాబు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన అనంతరం పది సంవత్సరాలు రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా పరిపాలించి..కరువు కాటకాలతో అల్లాడుతున్న రాష్ట్రాన్ని సుభిక్షంగా మార్చిన ఘనత కేసీఆర్ దేనని వారు అన్నారు. సాగునీరు..తాగునీరు..నిరుద్యోగ సమ స్య..రైతాంగాన్ని ఆదుకోవడంతో పాటు..బడుగు బలహీన వర్గాల కోసం అనే క సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనుడు కేసీఆర్ అని వారు అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలిపిన గొప్ప నాయకుడు..ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించి ప్రాణాలను ప్రాణంగా పెట్టి తెలంగాణ సాధించిన మ హా వ్యక్తి కేసీఆర్ అని వారు కొనియాడారు.తెలంగాణ సాధించడంతో పాటు తెలంగాణ రూపు రేఖలను మార్చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్ని వా రు అన్నారు.తెలంగాణకు మార్గదర్శి..జాతిపిత కేసీఆర్ అని వారు అభివర్ణిం చారు.తెలంగాణ ఉన్నంత కాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయి గా నిలుస్తాయని వారు కొనియాడారు.సమాజంలోని అన్ని వర్గాలు కేసీఆర్ ప్రభుత్వం హయాములోనే లబ్ధి పొందాయని వారు అన్నారు.అలాంటి మహా నాయకుడితో కలిసి పనిచేయడం మాకు గర్వంగా ఉందని వారు అన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ పాలన కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారని వా రు అన్నారు.కేసీఆర్ ఇలాంటి పుట్టిన రోజులు మున్ముందు మరెన్నో జరుపు కోవాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని అన్నారు.

**రాష్ట్ర ప్రజలకు కరెంటు..నీళ్లు..గోస తీర్చిన మహానాయకుడు..**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్..రాష్ట్ర ప్రజలకు కరెంటు..నీళ్లు..గోస తీర్చిన మహానాయకుడు అని మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరా వు..దిశ కమిటీ జిల్లా మాజీ సభ్యులు బాదావత్తు బాలాజీ కొనియాడారు.వృ ద్ధులకు ఆసరా పింఛన్లు..పేదింటి ఆడబిడ్డ పెండ్లి కోసం కళ్యాణ లక్ష్మి..షాదీ ముబారక్ పథకాల అందజేతతో పాటు విద్యార్థులకు గురుకులాలను అద్భు తంగా తీర్చిదిద్దారని వారు అన్నారు. రైతులకు. .ప్రజలకు సాగు..త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా చేసిన నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు.కేసీఆర్ పే దలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి హృదయాలలో ప్రత్యేకస్థా నం సంపాదించుకున్నారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎ స్ మండలనాయకులు,నూతన సర్పంచులు,మాజీ సర్పంచులు,కార్యకర్తలు,



## దమ్మపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు దమ్మపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్,పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు హాజరై పార్టీ



శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి.సాధించి 10 ఏండ్ల పాటు అభివృద్ధి పదంలో రాష్ట్రాన్ని నడిపించి దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు.2ఏండ్ల తరువాత మళ్లీ తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జు నరావు,దారా యుగంధర్,మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, జలగం వాసు, రామారావు,రావుల శ్రీను,అబ్దుల్ జిన్నా,తుమ్మల లక్ష ్మణ్ రావు,గాజుబోయిన ఎసుబాబు,తాటి పోతురాజు,సోడెం గంగరాజు,యూత్ అధ్యక్షులు మండవ సత్య,యార్లగడ్డ శ్రీను,పసుమర్తి రాంబద్రం,వార్డ్ మెంబర్లు గోళ్ళ భవాని కృష్ణ యాదవ్,రూపా రాంబాబు,ఉయ్యాల లక్షీ ్మ నారాయణ, భూక్యా రాజు,పానుగంటి లోకేష్,పోలారావు,ఉన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన కేసిఆర్‌బి ఆర్ఎస్ నేతలు

*కారేపల్లి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

రైతు సంక్షేమమే లక్ష ్యంగా పనిచేసిన వ్యక్తి కెసిఆర్ ఒక్కడే అని సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్ మాదారం బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి మండలం మాదారం రామాలయం సెంటర్ వద్ద మంగళవారం బి ఆర్ఎస్ నేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడుకిలారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ2001 వ సంవత్సరంలో పార్టీ పెట్టి తెలంగాణ సాధన కోసం ఉద్యమం చేపట్టి తెలంగాణను సాధించిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని తెలిపారు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసిఆర్ గారు 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు .తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు ఐదుసార్లు పదవి త్యాగాలు చేసిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే మన భారతదేశంలో అది కేసిఆర్ ఒక్కరే 5 సార్లు ప్రజల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవి త్యాగం చేసి ఢిల్లీ ప్రభుత్వాన్ని పెద్దలను ఒప్పించి మెప్పించి ఢిల్లీ మెడలు వంచి చావు నోట్లో తల పెట్టి అమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను సాధించిన ఉద్యమ నాయకుడు అని తెలియజేశారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ మంగ రవి మునేందర్ కోటి. మన్నె వెంకటేశ్వర్లు లాకవత్ రాము వీరన్న రవీందర్ బాబు తదితరులు పాల్గొన్నారు



## వ్యవసాయ యాంత్రీకరణ దరఖాస్తుల ఆహ్వానం

**మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి**

*కూసుమంచి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :*

వ్యవసాయయాంత్రీకరణ పథకంలో భాగంగా కూసుమంచి మండల రైతులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల ఏవో రామడుగు వాణి మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆమె కూసుమంచి మండలానికి సీడ్ కం ఫెర్టీ డ్రిల్ (3), కల్టివేటర్/ఎంబి ప్లౌ /కేజ్ వీల్ (10),



పవర్ వీడర్ (1) మొక్కజొన్న వొలిచే యంత్రం(1) (మేజ్ షెల్లర్ ) సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు సమర్పించాలని కోరారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం సబ్సిడీ మీద అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ యంత్రాలు కావాలనే రైతులకు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సీ వ్యవసాయ అవసరాలకోసం జారీ చేయబడినది), రెండు పాస్ ఫోటోలు అవసరం అన్నారు. ఈ పథకానికి లక్ష రూపాయల విలువైన వస్తువు కోసం కనీసం ఎకరం భూమి ఉండాలని, లక్షలోపు ధర ఉన్న పరికరాలకు ఎకరం కన్నా తక్కువ భూమి ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు దగ్గరలోని వ్యవసాయ విస్తరణాధికారిణి సంప్రదించాలన్నారు.

## కూసుమంచిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

*కూసుమంచి, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు వేముల వీరయ్య ఆధ్వర్యంలో కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు నిర్వహించి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించిన 10 సంవత్సరాలు సబ్బండ వర్గాలు సుభిక్షంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పరిపాలించిన పదిసంవత్సరాలు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గట్లుఉందన్నారు.



అటువంటి మంచి పరిపాలన అందించిన నాయకుడు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ప్రజలంతా గ్రహించాలని, మళ్లీ తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలన రావడానికి ఎంతో సమయం పట్టదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేముల వీరయ్య, మళ్ళీడి వెంకన్న, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొక్కిరేణి వీరస్వామి, దామళ్ళ ఉపేందర్, నలగాటి నాగేశ్వరరావు, అర్వపల్లి రామకృష్ణ, వడ్త్యా బాలకృష్ణ, తంగెళ్ళ బుచ్చిబాబు, రాయబారపు రమేష్, సంద్ర బజారు, కిషన్ నాయక్, కొమ్ము వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ తండాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

*కామేపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ నగర్ తండా లో తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మ దిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.పార్టీ శ్రేణుల కు స్వీట్స్ పంపిణీ చేశారు.ఘనంగా పం డుగ వాతావరణంలో నిర్వహించిన కెసి ఆర్ జన్మదిన వేడుకల్లో ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ తో పాటు నాయకులు అజ్మీరా రాజు,తాటిపల్లి నరసింహరావు, వార్డు సభ్యులు చింతామణి, విజయ, శ్రీను,ఆంగోత్ రాందాస్, వంకుడోత్ నరేష్,బానోత్ బావుసింగ్,భూక్యా



సురేష్,వంకుడోత్ నాగేష్,భూక్యా నాద,ధరవత్ వీరు,బానోత్ శంకర్, జాటోత్ రాంబాబు,అజ్మీరా హరి,జర్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.